నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
1
సోమవారం జనవరి 06, 2025



నేడు కలెక్టర్ ఎదుట సివిల్ సప్లై హమాలీల ధర్నా

నవతెలంగాణ-వర్ధన్నపేట

సివిల్ సప్లై హమాలి రేట్లు పెంచి తమ సమస్యలు పరిష్కరించాలని నేడు జిల్లా కలెక్టర్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు జిల్లా హమాలి యూనియన్ అధ్యక్షులు బిక్షపతి తెలిపారు. సివిల్ సప్లై కార్పొరేషన్ అధికారులు తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. న్యాయమైన కోరికలు పరిష్కారం కోసం నేడు జరిగే ధర్నా విజయవంతం చేయాలని సివిల్ సప్లై హమాలి యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు జలగం బిక్షపతి కార్యవర్గ సభ్యులు కొండేటి శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో జలగం రవి, వర్ధన్నపేట హమాలి యూనియన్ అధ్యక్షులు జలగం మోహన్‌బాబు, సభ్యులు జలగం సామెల్, భుజాంగం, శీను, ప్రకాష్, రాజు, వెంకన్న, వేణు, బాబు, వెంకన్న, జలగం సుమన్, కే సంపత్, కే శ్రీకాంత్, సుమన్, కె వెంకటేష్, రవి, చిన్న కుమార్, తిరుపతి, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.



నూతన కాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లాలోని ఖిల్లా వరంగల్ మండలంలో ఆదివారం ఎన్టీఆర్ ఫ్యాన్స్ రాష్ట్ర కన్వీనర్, వరంగల్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు పంజా రాంబాబు ఆధ్వర్యంలో నందమూరి తారకరామ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ ఎన్టీఆర్ అభిమాన సంఘాలు, జిల్లా కమిటీ మండల అధ్యక్షులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల పరిధిలోని మాల్య తండాలో బానోతు మణి అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంపెలి దేవేందర్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మండలంలోని ఏనుగల్‌లో మాసాని రవి కుమారుడు దిలీప్ విద్యుత్‌షాక్‌తో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం ఆర్థిక సాయం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్య శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ బానోతు హము, మాజీ వార్డు సభ్యులు నరసిహ, భూక్యా సోమ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూక్యా పంతులు, లాలు, ఈర్య లచ్చు సంతోష్ , వెంకన్న నాయక్,ఏనుగల్‌లో నాయకులు తొర్రి పద్మ, మాసాని సువర్ణ, యాకూబ్,దండేపల్లి సైదులు, మహంకాళి శ్రీనివాస్, దబ్బెట నర్సయ్య కృష్ణ, భాస్కర్, రవీందర్, లచ్చినాయక్, సంతోష్, కొమ్ము రమేష్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని వడ్లకొండలో మహ్మద్ యాకూబీ అనారోగ్యం కారణంగా మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అత్తి కుమారస్వామి పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట డెక్క నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



సోషల్ ఫోరం సేవలు అభినందనీయం

చైతన్యాన్ని నింపిన జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ-వర్ధన్నపేట

జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులలో చైతన్యాన్ని నింపింది. వరంగల్ జిల్లా సోషల్ ఫోరం అధ్యక్షులు తాటిపాముల రమేష్ ప్రధాన కార్యదర్శి పోలేపల్లి రవి వారి సొంత ఖర్చులతో జిల్లాస్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 300మంది పదో తరగతి విద్యార్థులలో నూతన చైతన్యాన్ని తీసుకొని రావడమే కాకుండా, సబ్జెక్టుపై అభిరుచిని పెంచిందని వారు తెలిపారు. సొంత ఖర్చుల భోజనాలను, నగదు బహుమతులను ఇవ్వడంతో సోషల్ ఫోరం బాధ్యులను అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్వాహకులు సోషల్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, జిల్లా సోషల్ ఫోరం గౌరవ అధ్యక్షులు మహమ్మద్ గఫర్, మంగ రాజన్న, విశ్వనాథం, అసోసియేట్ అధ్యక్షులు సాంబమూర్తి, భూపాల్ రెడ్డి, గిరిగాని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బిక్షపతి, సంపత్, గుడివాడ అశోక్, చిలువేరు శ్రీనివాస్, హరిలాల్, మహిళా ఉపాధ్యక్షురాలు సురేఖ, సంధ్య, శ్రీదేవి, గైడ్ టీచర్లు, విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

మండల స్థాయి పరీక్ష పోటీలు

నవతెలంగాణ-పర్వతగిరి

స్వామి వివేకానంద జయంతి,జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 9,10తేదీలలో ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల 8,9,10 తరగతుల విద్యార్థిని,విద్యార్థులకు మండల స్థాయి పరీక్ష పోటీలు నిర్వహించనున్నట్లు రామకృష్ణ సేవా సమితి సమన్వయ కర్త చిదురాల వేణు గోపాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.9వ తేదీన వివేకానంద జీవిత చరిత్ర ఆధారంగా చేసుకుని పరీక్ష వుంటుందని, ఈ పరీక్షలో నెగ్గిన విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ, తతీయ బహుమతులతో పాటు,10న నిర్వహించే మండల స్థాయి పరీక్ష పోటీలకు అర్హులని తెలిపారు. ఈ పరీక్ష స్థానిక జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో వుంటుందని తెలిపారు.ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9949075955 నెంబర్ కు ఫోన్ చేయాలని చెప్పారు.

ప్రమాదవశాస్తు బావిలో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని అపర్ణపేట శివారు మాన్య తండా కు చెందిన బానోతు పీరు (62) తెల్లవారుజామున తన వ్యవసాయ బావి వద్దకు వెళుతున్న క్రమంలో కాలు జారీ బావిలో పడి మృతి చెందినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. వ్యవసాయ బావి పక్క నుండి పోతున్న క్రమంలో కాలుజారి ప్రమాదవశాత్తు బావిలో పడి చనిపోయినట్లు మృతుని కొడుకు బానోతు రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

గులాబీ పువ్వు అందజేసి రోడ్డు భద్రతపై అవగాహన

నవతెలంగాణ-వర్ధన్నపేట



రహదారి భద్రత పాటించాలని పోలీసులు వాహన దారులకు గులాబీ పువ్వుతో వినూత్న రీతిలో సూచనలు ఇచ్చారు. ప్రతి ఒక్కరూ రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని ప్రయాణికులకు జాగ్రత్తలు చెప్పారు. జనవరి 1నుండి 31 వరకు రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఆదివారం వర్ధన్నపేట పోలీసులు వినూత్న కార్యక్రమం నిర్వహించారు. వర్ధన్నపేట ఎస్సై బి చందర్ సిబ్బందితో పట్టణంలో వాహనదారులకు రహదారి భద్రత విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచనలు ఇస్తూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి బైకులు నడపాలని, హెల్మెట్ ధరించిన వాహనదారులను అభినందిస్తూ, హెల్మెట్ ధరించని వాహనదారులకు గులాబీ పువ్వు ఇస్తూ హెల్మెట్ ధరించాలని మద్యం సేవించి వాహనాలు నడపొద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై చందర్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

-చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తాం
-రూ.220కోట్లతో కాలువల శాశ్వత మరమ్మతులకు ప్రతిపాదనలు
-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నవతెలంగాణ-ఖానాపురం



రైతు సంక్షేమ ప్రభుత్వ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు ఆదివారం రబీ సీజన్ పంట సాగుకు గాను పాకాల సరస్సు నీటిని విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... పాకాల ఆయకట్టు రైతులు అధైర్య పడకూడదని చివరి ఆయకట్టు వరకు నీటిని అందిస్తామని అన్నారు. ఎంతో కృషి చేసి గోదారి జలాలను మోటార్ల సహకారంతో పాకాల సరస్సు తరలిస్తున్నామని అన్నారు. నీటిపారుదల కాలువలకు శాశ్వత మరమత్తుల కోసం రూ.220 కోట్లుతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించామని పేర్కొన్నారు. రబీ సీజన్ అనంతరం పంట కాలువల శాశ్వత మరమ్మతులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. రైతులు అకాల వర్షాలతో నష్టపోకుండా త్వరగా చేతికి వచ్చే పంటలను సాగు చేయాలని సూచించారు. అనంతరం పాకాల కట్టపై నెలకొన్న కట్ట మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్‌రావు, మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీను, మార్కెట్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శాఖ మంత్రి హరిబాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్‌రెడ్డి, నేటిపారుదల శాఖ డిఈ రమేష్, ఏఈ రమేష్ ఉన్నారు.

విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

ఏనుగల్‌లో ధర్నా, రాస్తారోకో

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని ఏనుగల్ గ్రామంలో శనివారం మాసాని రవి కుమారుడు మాసాని దిలీప్ విద్యుత్‌షాక్‌తో మరణించగా ఆదివారం ఏఐటీయుసి వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈదునూరి యాకయ్య ఆధ్వర్యంలో విద్యుత్ అధికారుల తప్పిదం వల్లనే దిలీప్ మరణించాడని వారి కుటుంబానికి కారకులైన అధికారులే పూర్తి బాధ్యత వహించాలని వరంగల్ మహబూబాబాద్ రహదారి ఏనుగల్‌లో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 33/11కేవి విద్యుత్ తీగ కిందికి వంగి వేలాడడం వలన విద్యుత్ ప్రమాదానికి గురై మృతి చెందారని,ఈ సంఘటనకు నిర్లక్ష్యం వహించిన విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి రూ.50లక్షల నష్ట పరిహారం చెల్లించి, వారి ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ యాదవ్, కుమారస్వామి, మాసాని భాస్కర్, కమల్ హసన్, శ్రీనివాస్, ఇమ్మడి అశోక్, నిరంజన్, రవీందర్, వివిధ దళిత సంఘాల రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.



విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకు రాలేదు

విద్యుత్ షాక్‌తో యువకుడు మరణించిన విషయంపై సంబంధిత అధికారులను ఆదివారం పర్వతగిరి ఏడీఈ తిరుపతినాయక్, ఏనుగల్ ఏఈ రమేష్‌ను నవతెలంగాణ వివరణ కోరగా వారు మాట్లాడుతూ 33/11 కేవి విద్యుత్ లైన్ ఉన్నది వాస్తవమేనని, తీగలు వేలాడుతున్నాయని ఎప్పుడు తమ దృష్టికి తీసుకురాలేదని చెప్పారు.గతంలో కూడా అధికారుల దృష్టికి రాలేదని స్పష్టం చేశారు.

ఎన్‌ఎస్‌ఎస్ నిట్ ఆధ్వర్యంలో కల్లెడ గ్రామ సందర్శన

నవతెలంగాణ-పర్వతగిరి

నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్.ఎస్.ఎస్) యూనిట్, నిట్ వరంగల్, గ్రామీణ సమాజాల అభ్యున్నతి కోసం, సామాజిక బాధ్యతను పెంచేందుకు రూపొందించిన ఒక సామాజిక సేవా మండలంలోని కల్లెడలో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాభై నాలుగు మంది విద్యార్థులు, ఆచార్యులు రాములు,శ్యాం తదితరులు పాల్గొన్నారు. ఎన్.ఎస్.ఎస్ జనరల్ సెక్రటరీలు అభినవ్,దివ్య మానస పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమం విద్య, ఆరోగ్యం, అవగాహన పెంపొందించే కార్యకలాపాలను చేపట్టి సమాజంలో అనేక కీలక సవాళ్లను ఎదుర్కోవడంపై దృష్టి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఎఫ్ కళాశాల ప్రిన్సిపల్ ఏ. జనార్ధన్ హాజరై తన ప్రేరణాత్మక మాటలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఒక ర్యాలీ నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు ప్రభుత్వం అందించే పథకాలు, అవకాశాల గురించి అవగాహన పెంచే సదస్సు నిర్వహించారు. నలుగురు వైద్య బృందంతో ఒక వైద్య శిబిరం ఏర్పాటు చేసి, గ్రామస్తులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. బాలికల విద్య, శక్తివంతమైన అభ్యాసం మీద ఒక ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. గ్రామంలో అభివృద్ధి



తేవడంలో నూతన మార్పును ప్రేరేపించారు. ఆపై వాలంటీర్లు ఆర్‌డిఎఫ్ వనితా అచ్చుత పాయి విద్యాలయ జూనియర్ కళాశాలను సందర్శించి, విద్యార్థులతో సంభాషించి, జేఈఈ ప్రిపరేషన్ గైడెన్స్ అందించారు. ఈ కార్యక్రమంలో ఆదివారం జరిగిన కార్యక్రమం ఫలితాలు, ప్రభావం గురించి సారాంశాన్ని ఇచ్చే చర్చ నిర్వహించారు. వాలంటీర్లు, గ్రామస్థుల ప్రతిపాదనలు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిలిపాయి.

వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి

నవతెలంగాణ-వర్ధన్నపేట

స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ అవకాశం కల్పించాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు. వర్ధన్నపేట మండల కేంద్రంలో జరిగిన నియోజకవర్గస్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ సాధన కోసం త్వరలో వరంగల్ జిల్లా వర్ధన్నపేట కేంద్రంగా వికలాంగుల రాజ్యాధికార మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నికలకు వెళితే రేవంత్‌రెడ్డి సర్కారుకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామన్నారు. రాజస్థాన్, చతీస్‌గడ్ రాష్ట్రాల తరహాలోనే తెలంగాణలోని వికలాంగులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షరీఫ్,



కొల్లూరి ఈదయ్య, బాబు, సంఘం నాయకులు జాదవ్ పండరి లకావత్ మోహన్, ఎస్టీ సెల్ మహిళా నాయకురాలు సుజాత, బీసీ సంఘం నాయకులు బ్రహ్మం, మైనార్టీ సెల్ నాయకులు షేక్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

బాల్య మిత్రుడి కుటుంబానికి అండగా స్నేహితులు

నవతెలంగాణ-రాయపర్తి

కలిసి చదువుకున్న బాల్యమిత్రుడు అకాల మరణం చెందడంతో స్నేహితులు ఆర్థిక సహాయం అందజేసి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. మండలంలోని కొండూరు ప్రభుత్వ పాఠశాలలో 1998-99 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న కర్ర రాజిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దాంతో పదవ తరగతి స్నేహితులు రాజిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించి రూ.50వేలు ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య స్నేహితుడు అర్ధతరంగా మృతి చెందడం బాధాకరం అన్నారు. స్నేహితుడి కుటుంబానికి రానున్న రోజుల్లో తగిన సహాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల్యమిత్రులు పూసమధు, అడ్లూరి ప్రవీణ్, నిమ్మల కుమార్, రాయిని సంతోష, పులి అంజయ్య, కర్ర ప్రవీణ్ రెడ్డి, యాకయ్య, కొమ్ము రాజు, ఉబ్బని నర్సింగం, కర్ణాకర్, పంతంగి యాకయ్య, పూస ప్రభాకర్,



కురుపాద్దీన్, గజవెల్లి వేణు, గుంటుక పెద్ద యాకయ్య, నాగరాణి, వెంకటేశ్వర్లు, పూస క్రిష్ణ, స్వరూప, విజయ, నజీర్ పాషా, చిదురాల సంధ్య, శేఖర్, మచ్చ రేణుక, కొమ్ము యాకయ్య, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దొంతిని కలిసిన మండలాధికారులు

నవతెలంగాణ-నెక్కొండ

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నెక్కొండ మండల అధికారులందరూ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తాసిల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఏంపీఓ సునీల్ రాజ్, డిప్యూటీ తాసిల్దార్ రవి, నెక్కొండ పంచాయతీ కార్యదర్శి సధానందం, సీనియర్ అసిస్టెంట్ ఐలయ్య, ఏపీలో జాకబ్‌లు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.





గాయపడిన గీత కార్మికునికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని సోమారం గ్రామానికి చెందిన గడ్డం వెంకట్ నారాయణ ఇటీవలే తాడిచెట్టుపై నుండి జారీ కింద పడగా గాయాలు కాగా తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్ ఆదివారం వరంగల్ ములుగు రోడ్‌లోని గార్డియన్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాధితుడిని పరామర్శించి ఆయనకు మనో ధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా గీత కార్మికులకు ఇచ్చే ఎక్స్ గ్రేషియాను ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో గౌడ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గట్టు నరేష్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందగోపాల్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి దొడ్డపల్లి రఘుపతి, ఉదయ్ కుమార్, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు నాగపురి వెంకటేష్, మధుసూదన, రాజు, సతీష్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బంక రాజు నాయకులు పాల్గొన్నారు.

భూమిని కోల్పోతే తీవ్రంగా నష్ట పోతాం

వ్యవసాయ రైతు మేడ వరలక్ష్మి

నవతెలంగాణ-వరంగల్

సబ్ స్టేషన్‌ను తమ భూమిలో ఏర్పాటు చేస్తున్నారని, ఆ భూమిని కోల్పోతే ఆ భూమిపై ఆధారపడ్డ తమ కుటుంబం రోడ్డున పడుతుందని మొగిలిచర్ల గ్రామంలో నిర్వహించిన సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు వ్యవసాయ రైతు వరలక్ష్మి వినతిపత్రం ఇవ్వడానికి వెళ్తే పోలీసులు ఆమెను వెనక్కి పంపించారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. మొగిలిచర్ల గ్రామ శివారులో సర్వేనెంబర్ 295/5లో విస్తీర్ణం 38 గుంటలు, సర్వే నంబర్ 299/6లో 18 గుంటలు కలిసి మొత్తం ఎకరం 16గుంటల భూమిని అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పట్ట బుక్కు నంబర్ 2,03496, ఖాతా నెంబర్ 26 ద్వారా తమ మామ పేరుమీద ఉన్న భూమిని అప్పటి తెలంగాణ ప్రభుత్వం ఆ భూమిలో సబ్‌స్టేషన్ నిర్మాణం కొరకు సంబంధిత మండల తాసిల్దార్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారు తమ భూమి స్వాధీన పరుచుకున్నారు. ఎంత మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదు. ఈ విషయమై సంబంధిత తాసిల్దార్ కార్యాలయం వెళ్లి విచారించగా ఈ భూమి అసైన్డ్ భూమి, పట్టా భూమి కాదు తర్వాత విచారణ చేసి చెప్తాను అని చెప్పారు. కానీ మాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తమ భూమిలో సబ్‌స్టేషన్ పనులు ప్రారంభించారు. మాకు ఈ భూమి తప్ప వేరే జీవనాధారం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.



టెస్కాబ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట ఎమ్మెల్యే కెనాగరాజు క్యాంప్ కార్యాలయంలో టెస్క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలుకప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.టెస్కాబ్ నూతన సంవత్సర క్యాలెండర్ డైరీని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆవిష్కరించారు. ఆదివారం డిస్కాబ్ చైర్మన్ రవీందర్‌రావు పలువురుతో కలిసి ఎమ్మెల్యే చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్ డైరీ ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట పాక్స్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖాన్న, 56 డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కందుకూరి పూర్ణ చందర్, రామంచ ఐలయ్య, రవితో పాటు తదితరులు పాల్గొన్నారు.



అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

సమగ్రశిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు

నవతెలంగాణ-హనుమకొండ

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంగా పలువురు సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులను అరెస్ట్ చేసారు. ఈ సందర్భంగా సమగ్రశిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు మాట్లా డుతూ పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్షలో చాలీచాలని వేత నాలతో 18ఏండ్లుగా ఉద్యోగాలు నిర్వహిస్తున్నామని, తమ ఉద్యోగాలను క్రమబద్దీకరించక పోగా కనీసం పే స్కేల్ అమలు చేయ కుండా పాలకులు అవలంబిస్తున్న తీరు శోచనీయమన్నారు.ప్రజాస్వామ్యయుతంగా శాంతి యుతంగా, గాంధేయ మార్గంలో సమ్మె చేస్తున్న ఉద్యోగులు పాసికంటి జ్యోతి, రాజేందర్, డి శ్రీధర్ తదితర ఉద్యోగులను మంత్రి పర్యటన దష్ట్యా పోలీసులు అదుపులోకి తీసుకోవడం సరియైన విధానం కాదని, తక్షణమే తమ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించేలా పేస్కేల్ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. అరెస్టులతో భయ పెట్టలేరని, తమ ఉద్యోగాలు క్రమబద్దీకరించే వరకు కనీసం పే స్కేల్ అమలు చేసే వరకు పోరాడుతామని తెలి పారు. ఆదివారం ఉదయం అదు పులోకి తీసుకున్న ఉద్యోగులను సాయంత్రం వదిలివేశారు.

అక్కంపేట రెవెన్యూ గ్రామంగా గెజిట్ అందజేత

నవతెలంగాణ-వరంగల్

ప్రొఫెసర్ జయశంకర్ నివాస గ్రామమైన అక్కంపేటను రెవిన్యూ గ్రామంలో మారుస్తామని ఇచ్చిన మాట ప్రకారం అక్కంపేటను రెవిన్యూ గ్రామంగా మార్పు చేసిన గెజిట్‌ను సభాస్థలిలో అక్కంపేట గ్రామం నాయకులకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చేతుల మీదుగా గెజిట్ ను అందజేశారు.

ఉపముఖ్యమంత్రి రావడం ఆలస్యంతో వెనుతిరిగిన కార్యకర్తలు

మొగిలిచర్ల గ్రామ పరిసర ప్రాంతంలో జరిగిన సభకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆలస్యంగా రావడంతో కార్యకర్తలు ఎదురు చూసి చివరికి సభ ప్రారంభం అయిన అనంతరం కార్యకర్తలు తిరిగి వెనక్కి వెళ్లారు. కార్యకర్తలకు ఎలాంటి వసతులు కల్పించడంలో సభ నిర్వాహకులు పూర్తిగా విఫలమయ్యారని వచ్చిన కార్యకర్తలు విమర్శలు వ్యక్తం చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
సోమవారం | జనవరి 06 2025 | www.navatelangana.com

ప్రతి అక్షరం ప్రజల పక్షం నవతెలంగాణ దినపత్రిక

నవతెలంగాణ నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన డాక్టర్ పథ్విరాజ్, రాహుల్యరెడ్డి



నవతెలంగాణ-నడికూడ

ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలికితీస్తూ, ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతూ నిష్పక్షపాతంగా, నిజాయితీగా, నిర్భయంగా సమస్యల పట్ల అవగాహనతో అవినీతి అక్రమాలను వెలికితీస్తున్న పత్రిక నవతెలంగాణ దినపత్రికని డాక్టర్ పథ్వీరాజ్ డాక్టర్ రాహుల్యరెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా ఆదివారం పరకాల లోని ఉమాదేవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో నవతెలంగాణ దినపత్రిక 2025 సంవత్సరం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల, కార్మిక కర్షక పక్షపాతిగా వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడే దినపత్రిక నవతెలంగాణ దినపత్రికనీ అన్నారు. ఎల్లప్పుడూ ప్రజల ఆధార అభిమానాలు పొందుతూ మరింత ముందుకు కొనసాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రిపోర్టర్ ముక్కెర చిరంజీవి, రమేష్, ఎడివిటీ ఇంచార్జ్ ప్రభాకర్, ప్రకాష్ పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు



నవతెలంగాణ-దామెర

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం దామెర మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో మోడల్ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టిందని ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇల్లు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ పథకం అమలుపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. మోడల్ ఇంటి నమూనాను మండల కేంద్రానికి వచ్చే వివిధ గ్రామాల ప్రజలకు అర్థమయ్యేలా కార్యకర్తలు అధికారులు అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్డీఓ నారాయణ, ఎమ్మార్వో జ్యోతి వరలక్ష్మి దేవి, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మన్నెం ప్రకాష్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు నల్ల సుధాకర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు బిల్లా రమణారెడ్డి, సదిరం పోశయ్య గ్రామ పార్టీ అధ్యక్షుడు దురిశెట్టి బిక్షపతి, పోతుల కొమ్మాలు, పోల్సాని అనిల్ రెడ్డి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న రేవంత్ సర్కారు

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

రేవంత్ సర్కారు రైతులను రైతు భరోసా మరో మోసం చేస్తూ నట్టేట ముంచుతుందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ఆదివారం హనుమకొండ టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ ఓరుగల్లు వేదికగా 6 మే 2022న రాహుల్‌గాంధీ, ఖర్గే, ప్రియాంక గాంధీ ఆధ్వర్యంలో పీసీసీ అధ్యక్ష హోదాలో రేవంత్‌రెడ్డి రైతు భరోసా ఎకరానికి 15వేలు ఇస్తామని హామీ ఇచ్చారని, రైతు డిక్లరేషన్‌ను సైతం ప్రకటించారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిగ్గు, నైతిక విలువలు ఉంటే వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఇదే రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.10వేలు ఇస్తోంది మేము అధికారంలోకి వస్తే రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చి నేడు నిసిగ్గుగా అదే నోటితో నిన్న కేబినెట్ అనంతరం రూ.6వేలు ఇస్తున్నట్లు ప్రకటించారు. రెండు పంటలకు ఎకరానికి 12వేలు ఇస్తామనడం రైతులను మోసం చేయడమేనని విమర్శించారు. దొడ్డు, సన్నాలకు బోనస్ అని నేడు కేవలం సన్నాలకే బోనస్ ఇచ్చి అది కూడా కేవలం 30శాతానికే చెల్లించారు. రుణమాఫీ కేవలం 30శాతానికే అయ్యిందని, రేవంత్‌రెడ్డి విశ్వాసమంత్రులు ఇప్పటి వరకు రైతు భరోసాపై మాట్లాడలేదని తీవ్రంగా విమర్శించారు. భట్టికి ఏమాత్రం విలువలు ఉన్నా.. రైతులకు క్షమాపణ చెప్పాలన్నారు. రైతులను మోసం చేసిన కాంగ్రెస్ నాయకులు రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులకు బాకీ పడ్డ నిధుల గురించి తెలిపేందుకు, రైతులకు అవగాహన కల్పించేందుకు పోస్టర్‌లను విడుదల చేశారు. కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజనీకాంత్, నాయకులు భరత్ కుమార్‌రెడ్డి, నయీమొద్దీన్, రజనీకుమార్, రవీందర్‌రావు, రాము పాల్గొన్నారు.

రైతులందరం శాశ్వతంగా జీవన భతి కోల్పోతున్నాం

ప్రభుత్వం న్యాయం చేయాలి
ఉమ్మడి వరంగల్ జిల్లా భూ బాధిత రైతుల ఆవేదన



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

నాగపూర్ నుండి అమరావతి గ్రీన్ ఫీల్డ్ రోడ్డు వలన వరంగల్ జిల్లా రైతులందరం శాశ్వతంగా జీవన భతి కోల్పోతున్నామని, తక్షణమే రైతులకు ప్రభుత్వం న్యాయం చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం హనుమకొండలో ప్రెస్‌క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైతులు మాట్లాడుతూ గత 2019 సంవత్సరం నుండి మొదటి నోటిఫికేషన్ పడిన రోజు నుండి రైతులకు జీవన్మరణ సమస్యగా మారిందని, అప్పటినుండి బాధిత రైతులందరం గత ఎంపీ, ఎమ్మెల్యే, కేంద్ర మంత్రులను కలసి సమస్యను వివరించామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వద్దకెళ్తే కేంద్రం రోడ్డు మాకేం సంబంధం లేదని చేతులెత్తేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం దగ్గరికి వెళ్తే రాష్ట్ర ప్రభుత్వ భూ సేకరణ చేసి ఇస్తేనే మేము రోడ్డు వేస్తామని తప్పించుకోవడంతో తాము జీవన భృతిని కోల్పోతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. తాము రోడ్డు వేసేందుకు అటంకపరుస్తలేమని, తమ భూములకు బహిరంగ మార్కెట్ విలువ ప్రకారం తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. జీవన భృతి కోల్పోతున్న రైతులందరికీ టోల్ రుసుములో 70శాతం శాశ్వత వాటా ఇప్పించాలని కోరారు. ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా బాధిత రైతులు బి రామచంద్రరావు, రాజిరెడ్డి సతీష్, సత్యనారాయణ వేణు, రాజేందర్, మనోహర్రావు స్వప్న సాంబయ్య, శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

పెట్టుబడిదారీ వ్యవస్థకు మందు మార్క్సిజమే

మార్క్సిస్టు అధ్యయన వేత్త నేదునూరి రాజమౌళి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

భారతదేశంలో పెట్టుబడిదారీ వర్గానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం నాయకత్వన జరిగే విప్లవ పోరాటం విజయవంతమై పెట్టుబడిదారీ వ్యవస్థను కూల్చి సమ సమాజాన్ని సోషలిస్టు సమాజాన్ని నిర్మించడం మార్క్సిజం కే సాధ్యమని తెలిపారు ఆదివారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ కార్యాలయంలో హనుమకొండ జిల్లా సిపిఐ కార్యదర్శి కర్రే బిక్షపతి అధ్యక్షతన రాజకీయ అధ్యయన తరగతులు జరిగినవి ఈ శిక్షణా తరగతులకు నేదునూరి రాజమౌళి బోధకునిగా హాజరై మార్క్సిజం యొక్క విశిష్టతపై మాట్లాడారు. దేశంలో కార్మికవర్గం రైతాంగ మద్దతుతో పెట్టుబడిదారీ వ్యవస్థలో దోపిడీకి గురికాబడే చిన్న మధ్య తరగతి వ్యాపార ఉద్యోగ వర్గాల మద్దతుతో కార్మిక వర్గ నియంతృత్వ రాజ్యం నెలకొల్పడం అనివార్యమని అన్నారు. ఇటీవల ప్రపంచంలోని నేపాల్ శ్రీలంక, జింబాబ్వే, మెక్సికో, లాంటి దేశాలలో వామపక్ష పార్టీలు అధికారంలోకి వచ్చాయని, వాటి స్ఫూర్తితో భారతదేశంలో వామపక్ష లౌకిక కూటమి బలోపేతమై పెట్టుబడిదారీ వ్యవస్థను కూలదోయడం అనివార్యమన్నారు మార్క్సిస్టు సిద్ధాంత పునాదిపై కమ్యూనిస్టు ఉద్యమం నిర్మాణమై ప్రజలలో మూఢనమ్మకాలను నిర్మూలించి శాస్త్రీయ సోషలిజం ఆలోచనలను పెంచాలని ఉద్బోధించారు. ప్రపంచాన్ని మార్చిన మహత్తర సిద్ధాంతం మార్క్సిజమని పేర్కొన్నారు. ఈ సిద్ధాంతం 1949లో చైనా విప్లవం 1959లో క్యూబా విప్లవం వియత్నాంలో విప్లవాలను 1917లో నాటి రష్యా విప్లవం ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమాన్ని పరుగులు పెట్టించాయన్నారు. శ్రమ దోపిడీ పీడన వివక్షత రాజ్య హింస అంతమయ్యే వరకు వర్గ పోరాటాలు వర్ధిల్లుతాయన్నారు. ఈ శిక్షణ తరగతులలో నేదునూరి జ్యోతి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి మద్దెల. ఎల్లేష్, మునిగల భిక్షపతి కర్రే లక్ష్మణ్, ఏఐటియుసి అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల సారంగపాణి, జక్కు రాజుగౌడ్ బత్తిని సదానందం మాలోత్ శంకర్, రాసమల్ల దీన వెంకట్రాజం సుదర్శన్, సంజయ్ పాల్గొన్నారు.



సెంట్రల్ ఫుట్ వేర్ ప్రారంభ

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

ఫుట్‌వేర్ రంగంలో గత 20ఏండ్లు అనుభవం కలిగిన తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ కర్ణాటక హాలీవుడ్ సెంట్రల్ ఫుట్వేర్ బ్రాండ్ల పేరుతో 35పైగా మల్టీ బ్రాండెడ్ షోరూమ్‌లు కలిగిన సెంట్రల్ ఫుట్వేర్ ఇప్పుడు హనుమకొండ చౌరస్తాలో ప్రారంభించడం ఎంతో సంతోషకరమని వెనిశెట్టి అశోక్ కుమార్ అన్నారు. ఆదివారం హనుమకొండ చౌరస్తాలో ఫుట్‌వేర్‌ను ప్రారంభించారు. అనంతరం సెంట్రల్ ఫుట్ వేర్ ప్రోపరేటర్ లింగమూర్తి మాట్లాడుతూ నూతన ప్రారంభోత్సవం సందర్భంగా ప్రియ కష్టమర్లకు ఈ నెల ఐదు నుండి ఏడు వరకు 10శాతం డిస్కౌంట్తో ఇవ్వడం జరుగుతుందని, అందరికీ అందుబాటు ధరలో లేటెస్ట్ మోడల్‌తో స్వాగతం పలుకుతుందని తెలిపారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ మహేందర్, భరత్, శేష్, గోపాల్, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

ఛలో మానుకోట'ను జయప్రదం చేయండి



నవతెలంగాణ-హసన్‌పర్తి

ఈ నెల 19న మానుకోటలో జరగబోయే ఉద్యమకారుల ఆత్మగౌరవ యాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఉమ్మడి వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ చిలువేరు రమేష్ ఒక పిలుపునిచ్చారు. ఆదివారం హసన్ పర్తి మండల కేంద్రంలో ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రానికి అడ్డుపడిన సీమాంధ్ర నాయకులను మనుకోటకు రాకుండా ఏవిదంగా అడ్డుకుని ఉద్యమ కారులు ఐక్యంగా ఉన్నారో, మన ఆత్మగౌరవం ,సంకేమం, కోసం ఉద్యమ కారులందరు ఐక్యంగా రాజకీయ పార్టీలకు అతీతంగా మరో జేఏసీ లాగా ఏర్పడి జాతరలాగా మానుకోట రాళ్లను ముద్దాడి రావాలని రమేష్ పేర్కొన్నారు. ఉద్యమకారులకు ఉద్యమాలు కొత్తేమీ కాదని, రైలు రోకోలు,మిలియన్ మార్చ్,చలో అసెంబ్లీ సాగరహారం,వంట వర్పులు చేసినోళ్లం అని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన 250 గజాల స్థలం, జార్కండ్ తరహాలో పెన్షన్ సౌకర్యం 25వేలు,ఉద్యమ కారుల కు ఉద్యమ బంధు,గుర్తింపు కార్డులు,10వేల కోట్లతో సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



ఉప ముఖ్యమంత్రికి సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల వినతి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

జిల్లా కేంద్రం హన్మకొండ ఏకశిలా పార్క్ ధర్నాచౌక్ వద్ద పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్షలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు వారి డిమాండ్ల సాధన కోసం 31రోజులుగా సమ్మె చేస్తున్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లా పర్యటనకు వస్తున్న సమాచారం తెలుసుకుని సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం హన్మకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు ఎండి షఫీ, డి శ్రీధర్ ఆధ్వర్యంలో కాంట్రాక్టు ఉద్యోగులు భట్టి విక్రమార్కను కలిసి తమ ఉద్యోగాల క్రమబద్ధీకరణ చేయాలని, అప్పటి వరకు తక్షణమే పేస్కేల్ అమలు చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పందిస్తూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జ్యోతి, కెజిబివి ఎస్ఓ అర్చన, కుమారస్వామి, రఘు, రంజిత్‌రెడ్డి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



రెడ్డి సంఘం డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ ఎన్జీవోస్ కాలనీ

కాజీపేట మండలం మడికొండలోని రెడ్డి కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం వరంగల్ జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వరంగల్ జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు మాదిరెడ్డి రవీందర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన రెడ్డి సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి , రెడ్డి సంఘం సభ్యులందరితో కలిసి నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ అందరి ఆశీర్వాదంతో తాను ఎమ్మెల్యేగా గెలుపొందానని, తనను ఎమ్మెల్యే గెలిపించిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. రెడ్డి సంఘం యువజన విభాగం ఒకటి, మరొకటి మహిళా విభాగం ఏర్పాటు చేస్తే బాగుంటుంది అన్నారు. ప్రతి మూడు నెలలకొకసారి కాకుండా నెలకొకసారి రెడ్డి సంఘం మీటింగ్ ఏర్పాటు చేసి సంఘం అభివృద్ధికి ఏమైనా సలహాలు సూచనలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, రెడ్డి సంఘం కార్యవర్గ సభ్యులు హనుమారెడ్డి, చాడ సునీల్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, పద్మనాభ రెడ్డి, వసుంధర, సత్యనారాయణరెడ్డి, రజనీకాంత్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, వరదరెడ్డి, తిరుమల రెడ్డి, సీతారాంరెడ్డి, రాం గోపాల్‌రెడ్డి, సంజీవరెడ్డి, కన్నారెడ్డి, వీరారెడ్డి, సుధీర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, నాయిని అమరేందర్‌రెడ్డి, నాయిని లక్ష్మారెడ్డి, పల్లె రాహుల్‌రెడ్డి పాల్గొన్నారు.



పీసీసీ అధ్యక్షుడిని కలిసిన నాయకులు

నవతెలంగాణ-ఎన్జీఓఎస్ కాలనీ

తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్‌ను గాంధీభవన్లో శనివారం జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే, శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను కలిసిన వారిలో 47వ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్‌కుమార్, మాజీ గ్రేటర్ సిటీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కట్ల శ్రీనివాస్ వారితో పాటు కాంటెస్ట్ కార్పొరేటర్లు చిన్న రాజు, గుజ్జుల శ్రీనివాస్‌రెడ్డి, రేమత్ పర్వీన్, కత్తుల కవిత, జమరుద్దీన్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ నుంచి కార్పొరేటర్ అభ్యర్థులుగా పోటీ చేసి ఓడిపోయామని 20ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి పని చేస్తున్నామని త్వరలో జరగనున్న నామినేటెడ్ పదవుల భర్తీలలో వారికి అవకాశం కల్పించాలని కోరారు. దీనికి స్పందించిన మహేష్‌కుమార్‌గౌడ్ పార్టీ కోసం కష్టపడ్డ వారికి తప్పకుండా అవకాశం ఇస్తామని హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు.



బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ దామెర

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు దాడి రవి, దాడి బిక్షపతి తెలిపారు. దామెర మండలంలోని తక్కళ్లపాడు గ్రామానికి చెందిన ఇరువురు బిఆర్ఎస్ కార్యకర్తలు ఆదివారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సభను పురస్కరించుకొని గ్రామ మాజీ సర్పంచ్ బింగి రాజేందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి బిక్షపతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మన్నెం ప్రకాశ్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారిని ప్రకాశ్‌రెడ్డి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేపాక శ్రీనివాస్, లింగారెడ్డి, ఇంద్రయ్య, అశోక్, రాజకుమార్, రవీందర్, విజేందర్ పాల్గొన్నారు.

నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

నవతెలంగాణ-సుబేదారి

సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లాలో మంత్రుల పర్యటన ఉన్నందున రద్దు చేసినట్లు పేర్కొన్నారు. వచ్చే సోమవారం యథావిధిగా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రజావాణి కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

డ్రైనేజీలో పడి నిట్ డైలీ వేజ్ వర్కర్ దుర్మరణం



నవ తెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కాజీపేటలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)లో దర్గా కాజీపేటకు చెందిన రడం సాంబయ్య డైలీ వేస్ పంపు ఆపరేటర్‌గా వాటర్ సప్లై సెక్షన్‌లో పని చేస్తున్నాడు. శనివారం సాయంత్రం నిట్ ఎదురుగా ఉన్న పున్నం గెస్ట్ హౌస్ పక్కన గల డ్రైనేజీ కాలువలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడు. అతని కుమారుడు ప్రవీణ్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు కాజీపేట పోలీసులు తెలిపారు.



డిప్యూటీ సీఎంకు అధికారుల ఘన స్వాగతం

నవతెలంగాణ-ఎన్జీవోస్‌కాలనీ

వరంగల్ పర్యటనలో భాగంగా వరంగల్ నిట్‌కు చేరుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు ఆదివారం ఘనంగా స్వాగతం పలికారు. వరంగల్ నిట్‌కు చేరుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య ,వరంగల్ పశ్చిమ, పరకాల, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, రేవూరి ప్రకాష్‌రెడ్డి, కెఆర్ నాగరాజు, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, కూడా చైర్మన్ వెంకటరామిరెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఎన్పీడీసీఎల్ చైర్మన్ వరుణ్ రెడ్డి తదితరులు పూల మొక్కలు, పుష్పగుచ్ఛాలను అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు పోలీసులు గౌరవ వందనం సమర్పించారు.



నూతన పరపతి సంఘం ఏకగ్రీవంగా ఎన్నిక

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గత కొంతకాలంగా జర్నలిస్టు మిత్రుల ఆలోచనతో ఒక పరపతి సంఘం ఏర్పాటు చేసుకోవాలనే వారి కోరిక నేటితో నెరవేరింది. ఆదివారం హంటర్ రోడ్ లోని మాస్టర్ జీ డిగ్రీ కళాశాల వేదికగా నూతనంగా జర్నలిస్టులంత కలిసి పరపతి సంఘం ఏర్పాటు చేసుకున్నారు. ఈ పరపతి సంఘానికి సభ్యులందరూ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ పరపతి సంఘానికి అధ్యక్షులుగా బుర్ర శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా గడ్డమీది అశ్విన్ కుమార్, కేశపాక సునీల్ కుమార్, నామాని కిషన్, ప్రధాన కార్యదర్శి రంగరాజు వెంకట దామోదర్, కోశాధికారి గుండమీది యుగేందర్, సహాయ కార్యదర్శులు ఎండీ ఉస్మాన్ పాషా, శోభన్ బాబు, వినోద్ మెట్రో కార్యవర్గ సభ్యులు మాడ నర్సయ్య, బొల్లపల్లి అశోక్, పాడిశెట్టి రమేష్, గౌని సాంబయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ సభ్యుల అందరికీ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈపొదుపు సంఘ సభ్యులందరి నిర్ణయంతో పొదుపు సంఘాన్ని ప్రారంభించుకోవడం జరిగిందని, సంఘంలో వేసే డబ్బులను ఎలాంటి దుర్వినియోగం చేయకుండా పొదుపు సంఘం అభివృద్ధి కోసం, సంఘం కుటుంబ సభ్యులకు ఉపయోగపడేలా మరింత అభివృద్ధి చెందేలా ముందుకు తీసుకెళ్తామని, ఇతర పొదుపు సంఘాలు మన పొదుపు సంఘాన్ని ఆదర్శంగా తీసుకునేలా తీర్చిదిద్దుతామని, అందుకు కమిటీ అంత బాధ్యతగా కృషి చేస్తామని తెలిపారు.



క్రికెట్ టీం సభ్యులకు టీ షర్ట్స్ పంపిణీ

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని చర్లపల్లి గ్రామంలో ఐదు జిల్లాల క్రికెట్ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ చాడా తిరుపతిరెడ్డి చర్లపల్లి క్రికెట్ టీం సభ్యులకు తన సొంత ఖర్చులతో టీ షర్ట్స్ అందజేశారు. ఈ సందర్భంగా చాడ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఐదు జిల్లాలతో పోటుపడుతున్న చర్లపల్లి గ్రామ క్రికెట్ టీం యువకులు మొదటి స్థానంలో గెలుపొందాలని ఆకాంక్షించారు. 15రోజులు జరిగే ఈ క్రికెట్ టోర్నమెంట్ ని దిగ్విజయంగా పూర్తి చేయాలని గ్రామం తరపున కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నందికొండ బుచ్చిరెడ్డి, ముస్క దేవేందర్, బండి కరుణాకర్, దూడే అనిల్, ముదిరాజ్ కాలనీ యువకులు గ్రామంలో ఉన్న వివిధ సంఘాల యూత్ సభ్యులు పాల్గొన్నారు.

వాహనదారులకు అవగాహన

నవతెలంగాణ-దామెర

జాతీయ రోడ్డు భద్రత మాసం కార్యక్రమంలో భాగంగా ఆదివారం దామెర ఎస్ఐ కొంక అశోక్ దామెర గ్రామంలో గూడ్స్ ట్రాలీలో వెళ్తున్న ప్రయాణి కులకు అవగాహన కల్పించారు. గూడ్స్ వాహనాలలో ప్రయాణించే సమయంలో ఏదైనా ప్రమాదాలకు గురి అయితే బీమా కంపెనీల నుండి ఎలాంటి పరిహారం రాదని, వాటిలో ప్రయాణించకూడదని తెలిపారు. ఈ నేపథ్యంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ప్రాముఖ్యతను తెలియజేశారు. తల్లి దండ్రులు మైనర్లకు వాహనాలను ఇవ్వకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

అండర్-10 సైక్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో హాసినికి బ్రాంజ్ మెడల్



నవతెలంగాణ-టేకుమట్ల

ఎస్‌జీఎఫ్ అండర్-19 సైక్లింగ్ ఛాంపియ న్‌షిప్ పోటీల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం లోని టేకుమట్ల జెడ్పీహెచ్ఎస్ 10వ తరగతి విద్యార్థిని పీ హాసిని బ్రాంజ్‌మెడల్ సా ధించింది. ఉమ్మడి వరంగల్ జిల్లా సైక్లింగ్ జట్టుకు కోచ్‌గా కె మమత , మేనేజర్‌గా కే జ్యోతి వ్యవహరించారు. ఆదివారం హాసినితోపాటు కోచ్, మేనేజర్‌ను విద్యార్థిని కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు అభినందించారు. సుహాసిని భవిష్యత్‌లో మరింత ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు.

తహసీల్దార్‌గా శ్రీనివాస్, ఎస్సైగా రాజకుమార్ బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-వాజేడు

వాజేడు మండలంలో ఒకేరోజు ఇరువురు అధికారుల పదవి బాధ్యతలు చేపట్టారు. మండల తహసీల్దార్‌గా శ్రీరాముల శ్రీనివాస్, వాజేడు ఎస్సైగా ఎన్ రాజకుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. వాజేడు తహసీల్దార్‌గా పనిచేసిన వీరభద్ర ప్రసాద్ పదవీ విరమణ పొందడంతో, ములుగు కలెక్టర్ నుండి బదిలీపై వాజేడు మండలానికి నియమితులయ్యారు. భూపాలపల్లి జిల్లాలో ట్రైనింగ్‌లో ఉన్న ఎన్ రాజ్ కుమార్ ను వాజేడు మండల ఎస్సైగా నియమిస్తూ ఉన్నత అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు బాధ్యతలు చేపట్టారు.

సింగరేణి ఓసీ-3లో ఏం జరుగుతోంది ?



- ఇష్టారాజ్యాంగ వ్యవహరిస్తున్న కాంట్రాక్ట్ కంపెనీ
- సింగరేణి అధికారుల పర్యవేక్షణ కరువు
- ఇబ్బందులు పడుతున్న కార్మికులు

నవతెలంగాణ-గణపురం

జయశంకర్-భూపాలపల్లి జిల్లా గణపురం మండల పరిధి సింగరేణి ఓసీ-3లో ఏం జరుగుతోందనే చర్చ కొనసాగుతోంది. ఓ కాంట్రాక్ట్ కంపెనీ ఇష్టారీతిన వ్యవహరించడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సింగరేణి అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ప్రమాదాలకు నిలయంగా మారుతోంది. నిరుద్యోగ సమస్యను ఆసరా చేసుకుని కంపెనీ యాజమాన్యం వారి జీవితాలతో చెలగాటాలాడుతోంది. ఓసీ-త్రీలో ముఖ్యమైన విభాగం బొగ్గు, మట్టి తరలించే టిప్పర్లది కాగా.. వాటిని నడిపే డ్రైవర్లకు అగ్నిపరీక్ష పెడుతున్నారు. ఓసీ లో పనిచేసే సూపర్వైజర్లు, డ్రైవర్లకు టార్గెట్ పెట్టి ఇన్ని ట్రిప్పులు పూర్తి చేయాలని ఆదేశిస్తూ వెంటపడడంతో డ్రైవర్లు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా ఓసీ ఆవరణలో పని స్థలాల వద్ద సరైన రక్షణ చర్యలు లేకపోవడం ప్రమాదాలకు కారణమవుతోంది. మూడు రోజుల క్రితం రెండు టిప్పర్లు ఢీకొనడంతో జరిగిన ప్రమాదంలో అన్వర్ అనే డ్రైవర్ తన కాలును కోల్పోవాల్సి వచ్చింది. డ్రైవర్లకు విధుల్లో ఉన్న సమయంలో కనీసం ఒక గంట కూడా విరామం లేకుండా పనిచేయిస్తున్నారు. సంబంధిత కాంట్రాక్ట్ కంపెనీ యాజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నప్పటికీ సింగరేణి ఉన్నతాధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప రక్షణ చర్లపై దష్టి సారించడం లేదు. ఇతర రాష్ట్రాలకు చెందిన డ్రైవర్ల నియామకం, ఓసీత్రీలో కాంట్రాక్ట్ కంపెనీ తీసుకునే నిర్ణయాలు విస్మయానికి గురిచేస్తున్నాయి. మొదట ఓసీ-త్రీ ప్రారంభ సమయంలో సింగరేణి అధికారులు వాగవతలి గ్రామాల్లో ఈ ప్రాంత యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తూ నమ్మబలికారు. అనంతరం కాంట్రాక్టర్‌కు ఓసీ-త్రీని అప్పగించడంతో అతను ఆంధ్ర ప్రాంతానికి చెందిన వందలాదిమంది కార్మికులను తక్కువ వేతనానికి పిలిపించి పనులు చేపిస్తున్నారు. రెండు మూడు రోజులు ట్రైనింగ్ ఇప్పిచ్చి వాహనాలను అప్పగిస్తున్నారు. దీంతో అవగాహన లేని డ్రైవర్లు ఇష్టం ఉన్న రీతిలో వాహనాలు నడపడం వల్ల ఈ ప్రమాదాలు జరుగుతున్నాయి.

స్థానికులకు మొండిచేయి ?

ఓసి త్రీ వల్ల నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయని ఆశ పడితే వారి ఆశలు అడియాశలయ్యాయి. ఓసి త్రీ కాంట్రాక్ట్ కంపెనీ ఆంధ్రా నుండి కార్మికులను పిలిపించుకొని పనులు చేయడం వల్ల ఓసీ-త్రీ పరిసర ప్రాంత గ్రామాల నిరుద్యోగుల యువకులకు ఉపాధి కరువైంది. ఓసి-త్రీలో ఎక్కువ పోస్టులు ఉన్నాయి. ఆ పోస్టుల్లో సింగరేణి ఓసి త్రీ సంబంధించిన గ్రామాల వారిని పెట్టకుండా ఇతర రాష్ట్రాలు. ఆంధ్ర ప్రాంతాల నుండి తీసుకువచ్చి పనులు చేపిస్తున్నారని, ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం చొరవ చూపి సింగరేణి పరిసర ప్రాంత గ్రామాల యువకులకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు.

స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలి



సింగరేణి ఓసీ-3లో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. ఓసీ- త్రీ ని ఒక కంపెనీకి అప్పగించడం వల్ల ఆ కంపెనీ స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకుండా ఆంధ్ర ఇతర రాష్ట్రాల నుండి తీసుకువచ్చి స్థానికుల పొట్టలు కొడుతున్నారు. సింగరేణి అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో డ్రైవర్లు ఇష్టమున్న రీతిలో వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. వోల్వో వాహనాలు 20 నుండి 30 స్పీడ్ మాత్రమే నడపాలి. కానీ విపరీతంగా స్పీడ్ పోవడం వల్ల ఈ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. ఓసి త్రీ పై సింగరేణి అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలి.

- బందు సాయిలు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి



కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లాలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె ఆదివారంతో 27వ రోజుకు చేరుకుంది. సంఘం అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం ఎన్నికల ముందు టీపీసీసీ అధ్యక్ష హోదాలో ఉండి తమ ప్రభుత్వం రాగానే 100 రోజుల్లో రెగ్యులర్ చేస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి ప్రస్తుతం ముఖ్యమంత్రి హోదాలో ఉండి ఇచ్చిన మాట తప్పుకోవడం సరికాదని అన్నారు. సమాన పనికి సమాన వేతనమనే కోర్టు తీర్పును పట్టించుకోకుండా రెగ్యులర్ చేయకూడదన్న తీర్పును పట్టించుకోవడం ఏమిటని అన్నారు. తాము చేస్తున్న న్యాయపోరాటంలో ఏ అధికారికి గానీ రాజకీయ నాయకులకు గాని భయపడేది లేదని, తమ సమస్యలన్నీ పరిష్కరించేంతవరకు సమ్మెను విరమించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధికారి కుమార్ పాడియా, ఉపాధ్యక్షులు ఎండీ ఫిరోజ్, భూరెడ్డి విష్ణు, సహాయ కార్యదర్శులు సుజాత, సమన్వయకర్తలు చిరంజీవి, స్వరూప, రాజేశ్వరి, కార్యవర్గ సభ్యులు జాటోత్ రవి, దేవేందర్, లక్కి రవి, ప్రమీల, చందన, మమత, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాలు తిప్పికొట్టాలి

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య



నవతెలంగాణ-భూపాలపల్లి

కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య పిలుపునిచ్చారు. ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా 4వ రోజు శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సోషలిజం సమసమాజ స్థాపనే లక్ష్యంగా సీపీఐ(ఎం) పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం స్ఫూర్తిగా బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు సన్నద్ధం కావాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ మతవిద్వేశాలను తిప్పికొట్టే లా దేశంలో లౌకిక వాదాన్ని ఏ మత ప్రమేయాలు లేకుండా రాష్ట్రాల స్వయంపాలన హక్కులను కాపాడాలన్నారు. దేశవ్యాప్తంగా దళిత గిరిజన మహిళలపై జరుగుతున్న దాడులను ఎండగడుతూ ప్రజాస్వామ్యాన్ని , రాజ్యాంగ హక్కులను ప్రజలకు అందించడం కోసం సీపీఐ(ఎం) పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తున్నదని అన్నారు. ఎంఎస్పి ఇవ్వకుండా రైతులను నిర్వీర్యం చేస్తుందని, దేశంలో 16శాతం నిరుద్యోగం ఇప్పటికే పెరిగిందని, ఉద్యోగ అవకాశాలు లేక యువకులు ఉన్మాదాల వైపు మరలుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి పూర్తి బాధ్యత కేంద్ర బీజేపీ ప్రభుత్వానిదేనని తెలిపారు. రానున్న రోజుల్లో అందరిని ఐక్యం చేసి భవిష్యత్ పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బందు సాయిలు, చెన్నూరి రమేష్, గుర్రం దేవేందర్, జిల్లా కమిటీ సభ్యులు చింతల రజనీకాంత్, ఆత్కూరి శ్రీకాంత్, బుధ రామ్ ఆకుదారి రమేష్,సంఘం ప్రీతి, గడప శేఖర్‌తోపాటు 50 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.



'పాటల పల్లకి 12 గంటలు' పోస్టర్ ఆవిష్కరణ

- జిల్లా నిరుద్యోగ కళాకారుల అధ్యక్షులు మోతే రమేష్

నవతెలంగాణ- ములుగు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈనెల 12న నేరెళ్ల వేణుమాధవ్ ఆడిటోరియంలో నిర్వహించే పాటల పల్లకిలో 12 గంటల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కవులు, కళాకారుల ఐక్యవేదిక నేతలు కోరారు. ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నందు వాల్ పోస్టర్ ని ములుగు జిల్లా నిరుద్యోగ కళాకారుల అధ్యక్షులు మోతే రమేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమ కవి, గాయకులు నేర్నాల కిషోర్ టీపీసిసి సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రల రఘు ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర నేత అనువోజు వెంకటేశం నేతృత్వంలో ఈనెల 12న హనుమకొండలోని నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలోని పాటల పల్లకిలో 12 గంటల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నిరుద్యోగుల కళాకారుల సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల ఉపేంద్రం, ప్రధాన కార్యదర్శి గద్దల రాజేందర్, పోరిక శ్యామెల్, రామంచి రాణాప్రతాప్ ,అజ్మీర వెంకట్రామ్, కంచం బద్రి, బొమ్మ కంటి రజితతో పాటు తదితరులు పాల్గొన్నారు.



అమ్మానాన్నల ప్రోత్సాహంతోనే...

- ఈ స్థాయికి వచ్చా : డాక్టర్ పానుగంటి సుచరిత

నవతెలంగాణ-గణపురం

అమ్మానాన్నలలు పానుగంటి సంతోష్ కుమార్, శిరీష ప్రోత్సాహంతోనే ఈ స్థాయికి వచ్చానని డాక్టర్ పానుగంటి సుచరిత అన్నారు. ఆదివారం గణపురం మండల కేంద్రంలో ఆర్‌ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు నడిగోటి రాములు ఆధ్వర్యంలో డాక్టర్ సుచరితను సన్మానించారు. ఈ సందర్భంగా సుచరిత మాట్లాడుతూ... నాన్న ఆర్‌ఎంపీ డాక్టర్‌గా పనిచేస్తూ తనను చదివించాడని, ఆయన స్ఫూర్తితో ఎంబీబీఎస్ పూర్తి చేసి గణపురం బుద్దారం గ్రామాలలో డాక్టర్‌గా పనిచేస్తున్నానన్నారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ఈ వృత్తిని ఎంచుకున్నట్లు తెలిపారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సహకారంతో ప్రజలకు మరింత సేవ చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎంపి డాక్టర్లు లక్ష్మీనారాయణ. భాస్కర్, రమేష్, విద్యాసాగర్, ధనంజయ, జన్నయ్య, అన్వర్, కర్రు రఘు, శ్రీధర్, నగేష్, శంకర్, అజ్మత్, సంధ్య, రవీందర్, గౌస్, శివ, అంజి, సాంబశివుడు, యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.

ధర్మ కర్తల నియామకానికి రీ నిటిఫికేషన్

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర ధర్మకర్తల నియామకానికి రీ నోటిఫికేషన్ జారీ చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి మారుతి ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. దేవాదాయ ధర్మాదాయశాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వరముక్తేశ్వరస్వామి దేవస్థానంలో వంశపారంపర్యం కానీ ధర్మకర్తల మండలి నియామకం కోసం ఈ నెల 6న రీ-నోటిఫికేషన్ జారీ చేయనున్నట్టు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ధర్మకర్తగా నియామకానికి దరఖాస్తు ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 20 రోజుల లోపు సహాయ కమిషనర్ దేవాదాయ ధర్మాదాయశాఖ వరంగల్‌కు పంపాలని మారుతి తెలిపారు.

సమ్మెకు సిద్ధమవుతున్న పాఠశాల వంట కార్మికులు

- మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్



నవతెలంగాణ -ములుగు

పాఠశాలల వంట కార్మికుల అక్రమ తొలగింపులను నిరోధిస్తూ జీవో విడుదల చేయాలనీ సమ్మెకు సిద్ధమవుతున్నారని మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గున్నాల రాజకుమారి అధ్యక్షతన ఆదివారం జరిగిన పాఠశాల వంట కార్మికుల జిల్లా జనరల్ బాడీ సమావేశంలో రవీందర్ పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పాఠశాల వంట కార్మికులకు ప్రకటించిన రూ.10వేల వేతనం, మెనూ చార్జీల పెంపు విషయం, వంట కార్మికులను అక్రమ తొలగింపులను నిరోధిస్తూ జీవో విడుదల విషయంలోనూ, సంవత్సర కాలంగా కోడిగుడ్ల బిల్లులు, అల్పాహారం బిల్లులు, 9, 10 తరగతుల వంట బిల్లులు 5నెలలుగా పెండింగ్ ఉన్నాయని అన్నారు. కోడి గుడ్ల ధరలు కొండెక్కి కూర్చున్న సమయంలో రూ.3 నష్టంతో గుడ్డు ఎలా అందించాలని అన్నారు. వారానికి మూడు కోడిగుడ్లు, రోజూ రెండు కూరలు అందించాలని హుకుం జారీ చేస్తే ఎలా సాధ్యం అవుతుందన్నారు. సరుకులు మొత్తం ప్రభుత్వమే సరఫరా చేయాలని, గతంలో అనేక పర్యాయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్టు చెప్పారు. అశ్రద్ధ చేస్తున్నందున రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. అన్నిరకాలుగా కార్మికులు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట, తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం నుండి వంట కార్మికులు గున్నాల రాజకుమారి,సామల రమ, గడ్డం భారతి, భవాని, కురుసం రాజకుమారి, లలిత స్వరూప, మనక్క, లావణ్య, రాధిక, లక్ష్మిడి స్వరూప, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుడికి తప్పిన పెను ప్రమాదం





నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం నార్లాపూర్ గ్రామపంచాయతీ పరిధి ఎల్బాక గ్రామంలో ఆదివారం షాకింగ్ ఘటన వెలుగు చూసింది. రోజు లానే కళ్ళు తీసేందుకు తాడిచెట్టు ఎక్కిన గీత కార్మికుడు మడ్డి నర్సయ్య పెను ప్రమాదంలో చిక్కుకున్నాడు. చెట్టు ఎక్కి దిగుతున్న క్రమంలో చెట్టు పైన "మోకు, టైరు" తెగి ఇబ్బంది పడ్డాడు. ఒక గంట చెట్టు పైననే నరకయాతన అనుభవించాడు. ప్రమా దంలో చిక్కుకున్న నరసయ్య గౌడ్‌ను, సహచర మిత్రుడు అదే గ్రామానికి చెందిన గీత కార్మికుడు గంధమాల శ్రీను, చెట్టు పైకెక్కి "మోకు"కుడిపోయిన మళ్లీ పునరుద్ధరించి కాపాడాడు. గీత కార్మికుడు నర్సయ్య గౌడ్‌ను జాగ్రత్తగా కిందికి దింపాడు. దీంతో ఆయనకు పెను ప్రమాదం తప్పింది. గీత కార్మికుడు నరసయ్యకు ప్రాణాపాయం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదం నుంచి కా పాడిన గంధమాల శీనును గీత కార్మికులు, గ్రామస్తులు అభినందించారు.



ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- తెలంగాణ స్టేట్ జెన్కో ప్రధాన కార్యదర్శి మల్లయ్య

నవతెలంగాణ-గణపురం

తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర 4వ మహాసభ సందర్భంగా తెలంగాణ స్టేట్ జెన్కో ప్రధాన కార్యదర్శి చిలువేరు మల్లయ్య ఆర్టిజన్ కార్మికులు సమస్యలపై రాష్ట్ర కమిటీకి ఆదివారం అందించారు. జన్కో రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగా సెలవు ఇవ్వాలని ఆర్టిజన్ కార్మికులు చనిపోయిన ఎడల వారి కుటుంబానికి విద్యార్హతలను బట్టి ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. పింఛన్ విధానం విద్యుత్తు ఉద్యోగులందరికీ వర్తించాలని రాష్ట్ర కమిటీ ద్వారా యాజమాన్యానికి మన కమిటీ ద్వారా సాధించాలని తెలిపారు ఆర్టిజన్ కార్మికులకు ఆరోగ్య కార్డు అన్ లిమిటెడ్ ద్వారా ఇప్పించాలని ఆర్టిజన్ కార్మికులకు మెడికల్ లీవ్స్ కూడా చేయాలని మహాసభ ద్వారా ప్రతిపాదన చేసి యాజమాన్యం ద్వారా ఇప్పించాలని కోరారు. ఆర్టిజన్ కార్మికులు ఎంతో ఇబ్బంది పడుతున్నారని వారి సమస్య పరిష్కరించాలని విన్నవించారు.

మెగా జాబ్ మేళా వినియోగించుకోవాలి

- తహసీల్దార్ బాద గిరిబాబు



నవతెలంగాణ -తాడ్వాయి

ఈ నెల 7న(మంగళవారం) ములుగు జిల్లాలోని గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలోని పీఎస్ఆర్ గార్డెన్స్‌లో జిల్లా గ్రామీణాభివృద్ధి - ఈజీఎంఎం హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక తహసీల్దార్ బాధ గిరిబాబు ఆది వారం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన 50 ప్రైవేటు కం పెనీలు మెగా జాబ్ మేళాలో మండల నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకా శాలు కల్పిస్తున్నట్టు చెప్పారు. సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేయాలి

- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. దివారం భూపాలపల్లి పట్టణం లోని ఏడు ఇరవై నాలుగు మున్సిపల్ వార్డుల లలో పర్యటించారు. భూపాలపల్లి మున్సి పాలిటీ పరిధి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేసేలా కార్యాచరణ రూపొందించుకున్నామని చెప్పారు. 7వార్డు, 24వ వార్డులో వార్డు పర్యటన కార్యక్రమాన్ని ప్రారంభించారు. 24వ వార్డు లోని బీఆర్ఎస్ నాయకులు కొంతమంది పార్టీ మారగా పార్టీ బలోపేతం చేసేందుకు వార్డు అధ్యక్షుడిగా మిర్యాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గా పిలివేరి మురళీ, యూత్ అధ్యక్షుడిగా బోలవేణి సంతోష్, మహిళా అధ్యక్షురాలిగా మునుగోటి నం దిని ని ఎన్నుకున్నారు. అనంతరం కార్లమార్క్స్ కాలనీ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలనపై సర్వే చేయిస్తే ప్రజలు సున్నా మార్కులేసి ఫెయిల్ చేశారన్నారు. ప్రజల్లో ప్రభుత్వంపై ఎంత వ్యతిరేకత ఉందో సర్వేనే చెప్పిందని అన్నారు. గత్యంతరం లేని పరిస్థితులో క్యాబినెట్ మీటింగ్ పెట్టి రైతు డిక్లరేషన్ ప్రకటన విడుదల చేశారని అన్నారు. 2023 ఎన్నికలప్పుడు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రైతు బంధు డబ్బులు రాకుండా అడ్డుకున్నాయని అన్నారు. 2023 యాసంగి కి ఇస్తానన్న రూ.2500 ఇవ్వలేదని, 2024లో రూ. 15000 రైతు భరోసా ఊసే లేదని అన్నారు. ప్రభుత్వం రైతుకు ఒక్క ఎకరాకు రూ. 17,500 రైతు భరోసా బాకీ పడిందని అన్నారు. రూ.2లక్షల రుణమాఫీ అతి కొద్ది మందికి మాత్రమే మాఫీ అయిందని అన్నారు. రైతులకు రైతు భరోసా, పూర్తి స్థాయిలో రైతు రుణమాఫీ, సన్న, దొడ్డు వడ్లకు రూ.500 బోనస్, వృద్దులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు పెన్షన్లు, మహిళలకు రూ. 2500, రూ.500కే గ్యాస్, నిరుద్యోగ భృతి, కళ్యాణ లక్ష్మి తులం బంగారం పథకాలను ఎప్పుడు ఇస్తారో ప్రకటించి, వాటిని కార్యాచరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇదే పద్ధతిలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తాం అంటే ప్రజా క్షేత్రంలో ఎండగడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, మున్సిపల్ చైర్మన్ సిగ్గం వెంకట్రాణి సిద్ధు, వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, కౌన్సిలర్‌లు ఎడ్ల మౌనిక, మాడ హరీష్‌రెడ్డి, మేకల రజిత, బీఆర్ఎస్ నాయకులు కొత్త హరిబాబు, కోఆప్షన్ సభ్యులు ఎండి కరీం, బడితల సమ్మయ్య, ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, గండ్ర యువసేన నాయకులు, నాయకులు, జాగృతి నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

రామప్పకాలనీ శివాలయం నిర్మాణ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-గణపురం

మండలంలోని సింగరేణి రామప్ప కాలనీలో నూతనంగా నిర్మించనున్న శివాలయానికి ఆదివారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వెలబోయిన సురేందర్, జనరల్ సెక్రటరీగా భైరబోయిన కొమురయ్య, ప్రధాన కమిటీ సభ్యులుగా మేక సిద్దయ్య, భాస్కర్ రెడ్డి ఓరం లక్ష్మణ్ తంద్ర ముగిలి రేణికుంట్ల సమ్మయ్య కుందేళ్ళ మల్లయ్య, కోటేశ్వరరావు రమణారెడ్డి, కే శ్రీనివాసరావు, కోశాధి కారులుగా మేక సిద్దయ్య తుమ్మ మురళి కే శ్రావణ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి ఎన్నికయ్యారు.

ములుగును మున్సిపాలిటీగా.....

- ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్క చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ - ములుగు

శనివారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో గ్రామ పంచాయితీగా ఉన్న ములుగును మున్సిపాలిటీ గా ఆమోదం తెలుపుతూ నిర్ణయం తీసుకున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ములుగు ప్రాంత ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ముఖ్య అతిథిగా పాల్గొని ములుగునీ మున్సిపాలిటీగా ప్రకరించినందుకు ములుగు జిల్లా కేంద్రంలో గాంధీ బొమ్మ సెంటర్‌లో బాణసంచా పేల్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క, చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. గత ప్రభుత్వంలో సాధించలేనిది మంత్రి సీతక్క చేసి చూపించారని అన్నారు.

ములుగు ప్రజలకు ఎన్నోఏళ్లుగా ఉన్న కల సాకారం చేసి నందుకు సీఎం, మంత్రి సీతక్కకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, మండల అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, కాంగ్రెస్ పార్టీ ములుగు పట్టణ అధ్యక్షుడు చింత నిప్పుల భిక్షపతి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మారం సుమన్‌రెడ్డి, ఇంచర్ల పీఏసీఎస్ చైర్మన్ చిక్కుల రాములు, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు జక్కుల రేవంత్ యాదవ్, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి అహ్మద్ పాషా, ఎస్సీ సెల్ జిల్లా ఉపాఅధ్యక్షుడు బోడ రఘు, నాయకులు, కార్యకర్తలు,ములుగు ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమన్ని విజయవంతం చేశారు.

ఉప ముఖ్యమంత్రి భట్టి కాన్వాయ్‌కి తప్పిన పెను ప్రమాదం

నవతెలంగాణ-జనగామ

ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కాన్వాయ్‌కి ప్రమాదం జరిగింది. పోలీస్ వాహనం అదుపు తప్పి బోల్తా పడింది. వరంగల్ పర్యటనలో భాగంగా ఆదివారం భట్టి హైదరాబాద్ నుంచి వరంగల్ వెళ్తున్నారు. మార్గమధ్యలో జనగామలోని పెంబర్తి కళాతోరణం వద్ద డిప్యూటీ సీఎం కాన్వాయ్‌లోని పోలీస్ వాహనం అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న చెట్ల పొదల్లోకి దూసుకెళ్లింది. ఈప్రమాదంలో పోలీస్ వాహనం నుజ్జునుజ్జు అయ్యింది. ప్రమాదంలో జనగామ ఎస్సై చెన్నకేశవులు, కారు డ్రైవర్‌కు గాయాలయ్యాయి. క్షతగాత్రులను పోలీసులు స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఈఘటనలో ప్రాణాపాయం తప్పడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం భట్టి వరంగల్ పర్యటనకు బయలు దేరారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చాలి: టీపీటీఎఫ్

డైరీ, క్యాలెండర్ 2025 ఆవిష్కరణ

నవతెలంగాణ-జనగామ



తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) జనగామ జిల్లా కార్యాలయం ఉమాపతి భవన్‌లో ఆదివారం టీపీటీఎఫ్ 2025 డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శిలు ఎస్ఎస్.రాజు, ఎండీ.అంకుశావలి, స్టేట్ కౌన్సిలర్ కుర్రెముల యాదగిరి, సీనియర్ నాయకుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈసందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2025 సంవత్సరంలో నైనా విద్యారంగ సమస్యలు పరిష్కరించి, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని కోరారు. ప్రజా పాలనకు ఏడాది గడిచినా సందర్భంగా సంవత్సరం క్రితం ఎన్నికల సందర్భంగా ఉపాధ్యాయులకు, విద్యారంగానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్న మెడికల్ రీయింబర్స్ మెంట్, జీపీఎఫ్, సరెండర్ లీవ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న కరువు భత్యాన్ని వెంటనే విడుదల చేయాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు ఎస్ఎస్ రాజు, ఎండీ.అంకుశావలిలు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, సమాన పనికి సమాన వేతనం అనే రాజ్యాంగ విలువను కాపాడాలన్నారు. పీఆర్సీ నివేదిక విడుదల చేసి అమలు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా పూర్వ అధ్యక్షులు బి.లక్ష్మయ్య, సీనియర్ నాయకులు డి.నర్సింహారెడ్డి, టి.రామచంద్రం, వి.సదానందం, జిల్లా కమిటీ నాయకులు ఇమ్మడి అశోక్, సీహెచ్.సత్య నారాయణరెడ్డి, ఎం.లక్ష్మణ్‌జీ, యు.శ్రీహరి, వై.వజ్రయ్యా, జె.రాజేందర్, బి.వెంకన్న, కె.సునంధ , తోట రాజు, పి.రమేష్, వివిధ మండలాల బాధ్యులు జి.లచ్చిరాం, జె.వరప్రసాద్, బి.శ్రీనివాస్, కె.రాజయ్య, గుంటిపల్లి శ్రీనివాస్, రవిశంకర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మీదే బాధ్యత లఘుచిత్రం విడుదల



నవతెలంగాణ-జనగామ

కల్చరల్ క్రియేటివ్ ఛానెల్ జనగామ (సీసీసీ జనగామ) బ్యానర్‌పై యూట్యూబ్ ఛానెల్‌లో కుటుంబ నేపథ్యంతో నిర్మించిన "మీదే భాధ్యత" లఘుచిత్రం విడుదల చేసినట్లు జనగామలో చిత్ర నిర్మాణకులు, ముఖ్య కార్యనిర్వాహకులు జి.కృష్ణ ఆదివారం వివరాలను జనగామలో వెల్లడించారు. ఆస్తిపాస్తుల కన్న ఆప్యాయత, అనుబంధాలు ముఖ్యమంటూ మధ్యతరగతి కుటుంబ నేపథ్యంతో ఈ లఘుచిత్రం నిర్మించారు. కథ, స్క్రీన్ ప్లే, సంభాషణలు లగిశెట్టి ప్రభాకర్ సమకూర్చారు. అసిస్టెంట్ కెమెరామెన్ శివరాత్రి అజయ్, ఎడిటింగ్, డీవోపీ శ్రీకాంత్‌నాయక్, అసిస్టెంట్ డైరెక్టర్ అనంతోజు శశిధర్, నిర్మాణకులు, దర్శకత్వం జి.కృష్ణ వహించారు. లగిశెట్టి ప్రభాకర్, అయిలా సోమ నర్సింహచారి, దిగోజు సాంబయ్యచారి, మునిగాల రజిత, దిగోజు శ్రీలత, కడారి స్వాతి, అతిధినటులు సీనియర్ జర్నలిస్టు లయన్ కన్నా పరశురాములు, మాదంశెట్టి శివకుమార్, అనంతోజు శశిధర్, దిగోజు నర్సింహచారి, బత్తోజు సిద్దిరాములు, మద్దోజు గంగభవానిలు నటించారు. ఈసందర్భంగా కృష్ణ మాట్లాడుతూ ఛానెల్ గతంలో అప్‌లోడ్ చేసిన లఘుచిత్రాలను ఆదరించిన మాదిరిగానే ఈలఘు చిత్రాన్ని ఆదరించాలని కోరారు. అలాగే ఛానెల్‌ను సబ్‌స్క్రైబ్ చేసుకుని కామెంట్, లైక్,షేర్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

మాదిగ మేధావుల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా యాసారపు కరుణాకర్ నియామకం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం జరిగిన మాదిగ మేధావుల ఫోరం రాష్ట్ర సదస్సులో జనగామ జిల్లా అధ్యక్షుడిగా కరుణాకర్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు ఆరేపల్లి రాజేందర్ నియామక పత్రం అందజేశారు. ఈసందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ తనమీద నమ్మకంతో అప్పగించిన బాధ్యతను జాతి ప్రజల అభ్యున్నతి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. జిల్లాలోని మేధావులను కలుపుకు పోయి పని చేస్తానన్నారు. ఈఅవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షుడికి, గాదేపాక అనిల్‌కుమార్, డాక్టర్ రాజమౌళికి ధన్యవాదాలు తెలిపారు.

దండోరా కళామండలి జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి ఎన్నిక

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని నెల్లుట్ల గ్రామానికి చెందిన సీనియర్ కళాకారులు గడ్డం యాదగిరిని దండోరా కళామండలి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆదివారం ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు. ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్‌లో లో జరగబోయే లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమంలో భాగంగా ఆదివారం జనగామ జిల్లాలో ఓం సాయి రామ్ గార్డెన్స్‌లో లో సన్నాహక సమావేశాన్ని నిర్వహించుకొని జిల్లా కమిటీలు నిర్ణక్షీఇంచారు. ఈకార్యక్రమంలో భాగంగా దండోరా కళామండలి రాష్ట్ర బాధ్యులు గిద్దె రామ నరసన్న, గట్టుగళ్ల సంజీవ , దండోరా కళామండలి మండల కమిటీలు నియోజకవర్గ కమిటీలు , జిల్లా కమిటీలు కమిటీలు వేయడం జరిగింది. లింగాల గణపురం మండలోని నెల్లుట్ల గ్రామానికి చెందిన సీనియర్ కళాకారులు గడ్డం యాదగిరి దండోరా కళామండలి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు అందులో భాగంగా జిల్లా ఉపాధ్యక్షులుగా నల్ల అంజనేయులు, జిల్లా సలహాదారులు కడారి శ్రీను మండల అధ్యక్షులు గడ్డం రాజు, చిందు, మిడతపల్లి పరశురాములు ఎన్నిక అయినందుకు గాను గడ్డం యాదగిరి మాట్లాడుతూ జాతి కోసం 'జరుగుతున్న అన్యాయాన్ని పాటల రూపంలో ప్రజలను చైతన్యపరిచే విధంగా మాదిగ కళాకారులను ఏకం చేస్తానని రేపు జరగబోయే సభకు జనగామ జిల్లా నుండి మా వంతుగా వేల డప్పుల బృందాలను తీసుకువెళ్లి దిశగా పనిచేస్తానన్నారు. అదేవిధంగాఏకగ్రీవంగా ఎన్నుకున్న నా తోటి కళాకారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కళాకారులు చీటూరు రాములు, చందు, పరశు రాములు, బేడ బుడగ జంగాల కళాకారులు జాలన్న, బైండ్ల కళాకారులు మారపాక మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ..

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని మైదం చెరువు తండాకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త ధారావత్ రాజు అకాల మృతి చెందడంతో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, ఇన్‌ఛార్జ్ ఝాన్సీరెడ్డిల ఆదేశాల మేరకు ఆదివారం మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఆయన భౌతిక గాయంపై పూలమాలవేసి నివాళు లర్పించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండదండగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు సిద్ధులునాయక్, నరేందర్, పవర్ బాలకిషన్, మల్లేష్, భాస్కర్, శ్రీను, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

నేటి ధర్నాను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మునిగెల రమేష్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



ఇండ్ల స్థలాలు ఇవ్వాలని నేడు(సోమవారం) జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరపబోయే ధర్నాను జయప్రదం చేయాలని ఆపార్టీ మండల కార్యదర్శి మునిగెల రమేష్ కోరారు. ఈసందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో వేలాది మంది ప్రజలు ఇండ్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు పేదలకు ఇండ్లు కట్టిస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. ఇంతవరకు ఎలాంటి కార్యాచరణ ప్రణాళిక ప్రభుత్వం విడుదల చేయలేదన్నారు. ఇప్పటికైనా చిత్తశుద్ధితో పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కొడపాక యాకయ్య, మండల కమిటీ సభ్యులు కుర్ర ఉప్పలయ్య, చిలుముల్ల భాస్కర్, తోడంగల ఐలయ్య, కత్తుల రాజు, యార మోహన్, మునిగే నరసింహులు, మంద మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ పాలన

- మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- పలు అభివృద్ధి పనులు ప్రారంభం.. శంకుస్థాపనలు
- సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ- స్టేషన్‌ఘన్‌పూర్

కాంగ్రెస్ ప్రభుత్వం పేదప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్నదని, ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌రెడ్డికి ప్రజాఆశీర్వాదం ఉండాలని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం మండలంలోని కోమటి గూడెం గ్రామంలో స్థలదాత పొట్లపల్లి రామచంద్రారావు సతీమణి కీ.శే. పొట్లపల్లి సరళాదేవి జ్ఞాపకార్థం అందించిన స్థలంలో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం ప్రారంభించారు. మండలంలోని అక్కపల్లి గూడెం గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం, రూ.12లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్ వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన ఎమ్మెల్యే చేశారు. ఇప్పగూడెం గ్రామంలో రూ.75లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు, సైడ్ కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేశారు. జఫర్ గడ్, చిల్పూర్, స్టేషన్ ఘన్‌పూర్ మండలాలకు చెందిన 35మంది లబ్ధిదారులకు రూ.పదమూడు లక్షల నాలుగువేల 500 విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం నియోజకవర్గ కేంద్రంలో మున్నూరు కాపు పరపతి సంఘం వార్షిక సమావేశానికి హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ నియోజకవర్గంలో పేదప్రజలకు అత్యాధునిక వసతులతో కూడిన వైద్యసేవలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. త్వరలోనే నియోజకవర్గకేంద్రంలో రూ.46కోట్ల లతో వందపడకల హాస్పిటల్ నిర్మించుకోబోతున్నామన్నారు. నియోజకవర్గంలో మరో మూడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు ప్రతిపాదనలు



పంపించినట్లు వెల్లడించారు. ఘన్‌పూర్ రిజర్వాయర్ నుండి నవాబ్ పేట రిజర్వాయర్ కు వెళ్లే 4ఎల్ ప్రధాన కాలువకు సీసీ లైనింగ్ చేయడానికి రూ.148కోట్లు మంజూరైందని, త్వరలోనే పనులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఈయాసంగిలోగా కోమటిగూడెం గ్రామానికి గోదావరి జలాలు అందిస్తానని హామీ ఇచ్చారు. తక్షణమే డిపోమేనేజర్‌తో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పిస్తానన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాసంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారు. అక్కపల్లి గూడెం గ్రామానికి వెళ్లే దారిలో ఉన్న కాలువపై త్వరలోనే బ్రిడ్జీ నిర్మాణం, ఈఏడాది 30ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఇస్తున్నట్లు ప్రకటించారు. అర్హులైన నిజమైన లబ్ధిదారులకు ఇల్లు అందే విధంగా చూడాలని గ్రామస్తులకు సూచించారు. 6నెలల్లో అంగన్‌వాడీ భవనాన్ని పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఇప్పగూడెం గ్రామం రాజకీయ చైతన్యం కలిగిన గ్రామమన్నారు. గతంలో అభివృద్ధి జరగలేదదన్నారు. ప్రాధాన్యత క్రమంలో పనులు చేస్తానని, అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలని కోరారు. రూ.75లక్షలతో గ్రామంలో సీసీ రోడ్డు, సైడ్ డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. ఇది కేవలం మొదటి అడుగు మాత్రమేనని, అతి త్వరలో ఇప్పగూడెం గ్రామ ప్రధాన రహదారిని 4లైన్ల రహదారిగా అభివృద్ధి చేయడంతో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. దీంతో పాటు వచ్చే ఏడాదిలోపు గ్రామంలోని అంతర్గత సీసీ రోడ్లను పూర్తి చేసుకుందామని హామీ ఇచ్చారు. సంక్రాంతి తర్వాత ఇందిరమ్మ ఇల్లు మంజూరు కానున్నాయని ఇప్పగూడెం గ్రామానికి గతంలోనే చెప్పినట్లుగా 100ఇళ్లను మంజూరు ఇస్తానని తెలిపారు. జనవరి నుండి వ్యవసాయం చేసే రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతు భరోసా అందించనున్నట్లు చెప్పారు. వ్యవసాయాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సన్నవడ్లకు రూ. 500 బోనస్ అందిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా ఇబ్బందులు ఎదురైనప్పటికి పేదప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు. శివునిపల్లిలో మున్నూరుకాపు పరపతి సంఘం ఏర్పాటుతో కులస్తులను ఏకంచేయడం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో మున్నూరుకాపు పరపతిసంఘం ఆర్థికంగా ఎదగాలని నిరుపేదలకు, విద్యార్థులకు సహాయం చేయాలని సూచించారు. మున్నూరు కాపు మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి రూ.20లక్షలు ప్రకటించారు. వచ్చే ఏడాది రెండవ వార్షికోత్సవం నూతన ఫంక్షన్ హాల్‌లో జరుపుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎఎంసీ ఛైర్మన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్ గుట్ట ఛైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, మండల అధ్యక్షులు శిరీష్‌రెడ్డి, నాయకులు బెలిదే వెంకన్న, పోగుల సారంగపాణి, కడుదుల నర్సిరెడ్డి, తోట వెంకన్న, యార కొంరెల్లి, సత్యం, అజయ్, పల్లె రవీందర్, మంద రాజు, కొంతం శ్రీనివాస్, గొడుగు రాజయ్య, కత్తుల మల్లయ్య, డబ్బా సతీష్, రాజయ్య, మంథపురం అనిల్, సోమన్న, తదితరులు పాల్గొన్నారు.

నేటి కలెక్టరేట్ ఎదుట ధర్నాను జయప్రదం చేయండి



- సీపీఐ(ఎం) జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్

నవతెలంగాణ-జనగామ

ఇండ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు పెన్షన్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నేడు (సోమవారం) జనగామ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ పిలుపునిచ్చారు. ఆదివారం జనగాం మున్సిపల్ పరిధిలోని ఐదవ వార్డు, బాణాపురం, గిర్నిగడ్డ, అంబేద్కర్‌నగర్, సాయినగర్ ఏరియాలో ధర్నాకు సంబంధించిన కరపత్ర ఆవిష్కరణ చేసి ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ మాట్లాడుతూ జనగామ జిల్లాలో ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు లేని వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీటి సాధన కోసం జనగామ కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇండ్లు, రేషన్ కార్డు లు లేని పెన్షన్స్ రానివారు, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతిఒక్కరు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈప్రభుత్వం సంవత్సరం గడిచినా నేటి వరకు ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు పాలకులు కళ్ళు తెరిచి పేదలకు ఇళ్లస్థలాలు,పెన్షన్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని, జరగబోయే ధర్నాకు జనగామ పట్టణ ప్రజలు, జిల్లా ప్రజలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జనగామ జిల్లా కమిటీ సభ్యులు ఎండి అజారుద్దీన్, శాఖా కార్యదర్శులు ధరావత్ మహేందర్, ఎండీ.గౌసియా, ఎండీ.నాజియా, కొరిపాక లక్ష్మి, తిమోతి, వసంత, రజియా, లక్ష్మి, లలిత, రేణుక, పద్మ తది తరులు పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షులను కలిసిన అభిగౌడ్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను ఆదివారం ఎంఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభిగౌడ్ మర్యాద పూర్వ కంగా కలిసి శాలువాతో సత్క రించారు. ఈసందర్భంగా అభి గౌడ్ పలు సూచనలను, డిమా ండ్లను పీసీసీ అధ్యక్షుల ముందు పెట్టారు. పార్టీ అధికారంలో లేనప్పుడు, పార్టీ గెలుపు కోసం ఎన్నో కష్టాలు పడ్డ కార్యకర్తలకు, యువకులకు అవకాశాలు కల్పించాలని కోరారు. పార్టీ అధికారంలో లేనపుడు ఎవరి పనులు వారు చేసుకొని అధికారంలోకి వచ్చాక మేమె అంత చేశామని ఇప్పుడు ముందుంటున్న వారిని, వేరే పార్టీ నుండి వచ్చిన వారిని గమనించి అహర్నిశలు పార్టీ కోసం కష్టపడ్డ వారికి మరి ముఖ్యంగా యువకులకి పెద్దపీట వేస్తూ అన్ని రకాల అవకాశాలు కల్పించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి యువకులకు ముందు వరుసలో ఉండేలా చూసుకుంటానన్నారు. జిల్లాలో జరుగుతున్న వివిధ రాజకీయ పరిణామాల గురించి పీసీసీ అధ్యక్షులు అభిగౌడ్‌ను అడిగి తెలుసుకున్నారు.

పథకాలు అర్హులకే చెందే విధంగా పార్టీలు వ్యవహరించాలి

- పసరమడ్లలో రౌండ్ టేబుల్ సమావేశం

నవతెలంగాణ-జనగామ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు గ్రామంలో అర్హులందరికీ అందే విధంగా అన్ని పార్టీల శ్రేణులు సహకరించాలని పసరమడ్ల గ్రామ ఆయా రాజకీయ పార్టీల నాయకులు స్పష్టం చేశారు. ఆదివారం జనగాం మండలంలోని పసరమడ్ల గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి బెజ్జరమైన మల్లేష్ అధ్యక్షతన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాభివృద్ధి అనే అంశపై గ్రామంలోని ఆయా రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు ప్రతినిధుల తో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో కుర్రెముల రవికుమార్, శివరాత్రి కుమార్, దూడల తిరుపతి, బోయిని అంజయ్య, కొంతం రమేష్, కుర్రెముల పరుశరాములు, చింతపండు వెంకటేశం, గడ్డం ప్రభాకర్, గంధమల్ల యాదగిరి, కడారి సాయన్న, బోయిని సాయిలు ఇంకా అనేకమంది గ్రామ పెద్దలు, ప్రజాసంఘాల బాధ్యులు, గ్రామాభివృద్ధి అనే అంశంపై వారి వారి అభిప్రాయాలు తెలుపుతూ మాట్లాడారు. ప్రధానంగా ప్రభుత్వ పథకాలు గ్రామంలో అర్హులకే చెందే విధంగా అన్ని పార్టీలు వ్యవహరించాలన్నారు. ఇల్లు, ఇళ్ల స్థలాలు ప్రధాన అంశంగా చర్చించారు. ఆయా ప్రతికాల ఎంపిక విషయంలో



పారదర్శకంగా వ్యవహరించేందుకు అధికారులకు సహకరించాలన్నారు. ప్రభుత్వం నుండి గ్రామంలోని పేదలకు అందే విధంగా అన్ని పార్టీలు కృషి చేయాలని, అందుకు సీపీఐ(ఎం) పార్టీ నాయకత్వ బాధ్యత చేపట్టాలని ఈసమావేశంలో పాల్గొన్న గ్రామ పెద్దలు అభిప్రాయాలు తెలిపి తీర్మానించారు. ఈరౌండ్ టేబుల్ సమావేశానికి సమన్వయకర్తగా సాంబరాజు యాదగిరి వ్యవహరించారు.

విజయ్‌కుమార్‌గౌడ్ గొప్ప మానవతావాది

- బీసీ కమిషన్ సభ్యురాలు బాల లక్ష్మీగౌడ్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని ఎల్బీనగర్‌లో ఉన్న సుప్రజా హాస్పిటల్ మేజిక్ డైరెక్టర్ శిగ విజయ్‌కుమార్‌గౌడ్ గొప్ప మానవతావాది అని, మానవత్వం పరిమళించిన వ్యక్తి అని తెలంగాణ బీసీ కమిషన్ సభ్యురాలు రంగు బాలలక్ష్మీ గౌడ్ అన్నారు. ఆదివారం పసరమడ్ల గ్రామంలోని కొంతం రమేష్‌గౌడ్ మామిడి తోటలో గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జనగామ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వనభోజనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి బాల లక్ష్మీగౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రెండు సంవత్సరాల కాలంగా దాదాపు నాలుగు కోట్ల వైద్యాన్ని గౌడలకు విజయ్‌కుమార్ గౌడ్ ఉచితంగా అందించారని ఆమె కొనియాడారు. ఈసందర్భంగా గోపా- 2025 సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో గౌడ జన బంధువులు కుటుంబాలతో పాల్గొని ఉత్సాహంగా ఆడి పాడారు. కుర్రెముల మాధవి గౌడ్, దూడల శోభగౌడ్, మంగా గౌడ్ తదితరుల ఆధ్వర్యంలో మహిళలకు, పిల్లలకు ప్రత్యేకమైన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా సుప్రజ హాస్పిటల్ వైద్యులు మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గోపా జనగామ జిల్లా అధ్యక్షులు మేకపోతుల ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గోపా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బండి సాయన్నగౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులు కుర్రెముల యాదగిరిగౌడ్, గోపా జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల ప్రభాకర్‌గౌడ్, కార్యదర్శి బైరగోని శ్రీనివాస్ గౌడ్, దూడల రాజా సంపత్ గౌడ్, మాచర్ల చంద్రమౌళి గౌడ్, మాచర్ల బాలరాజు గౌడ్, అంబటి రాజయ్య గౌడ్, బూరుగు శ్రీనివాస్ గౌడ్, దూడల సిద్ధయ్య గౌడ్, తోలుపునూరి రాంచంద్రం గౌడ్, చెరుకు మల్లేష్‌గౌడ్, దూడల రమేష్ గౌడ్, కమ్మగాని రమేష్‌గౌడ్, కుర్రెముల మోహన్‌గౌడ్, మారగోని సిద్ధయ్యగౌడ్, గోపా గౌరవ సలహాదారులు డాక్టర్ మాచర్ల రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య



నవతెలంగాణ-జఫర్‌గడ్

నేడు(సోమవారం) జనగామ కలెక్టరేట్ కార్యాలయం నందు ధర్నాను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ నేడు కలెక్టరేట్ ఎదుట జరుగు ధర్నాను కార్యకర్తలు, కార్మికులు, ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఇండ్లస్థలాలు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలు,120 గజాల స్థలం ఇంటి నిర్మాణానికి రూ.15 లక్షల ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పట్టాలు ఇచ్చి కనీస సౌకర్యాలు కల్పించి పేదలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సోమవారం జరిగే ధర్నాకు ప్రజలందరూ తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కాట సుధాకర్, తాటికాయల రేణుక, బంగారు చిరంజీవి, ఎర్ర రవి, తోట నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

శ్రీచండీశ్వర కురుమ సంఘం కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామంలో శ్రీకామరాతి బీరప్ప స్వామి ఆలయం సన్నిధిలో ఆదివారం సమావేశం జరిగింది. శ్రీచండీశ్వర కురుమ సంఘం నూతన కమిటీ ఎన్నికైన సందర్భంలో ఆనూతన కమిటీ ఉపాధ్యక్షులు మామిళ్ల ఆంజనేయులు శ్రీశ్రీ కామరాతి బీరప్ప దేవుని ఆలయానికి దర్వాజలు చేయించిన సందర్భంలో లింగాలగణపురం మండల కమిటీ కురుమ సంఘం కార్యదర్శి గొరిగె మల్లేష్ , లింగాల గణపురం మండలం కమిటీ కురుమ సంఘం ముఖ్య సలహాదారులు మోటే వీరస్వామి, నూతన కమిటీ గౌరవ అధ్యక్షులు కడకంచి ఆంజనేయులు, అధ్యక్షులు గోరిగే సంపత్, ఉపాధ్యక్షులు మామిళ్ళ ఆంజనేయులు, గొరిగే మధు, కమిటీ కోశాధికారి గొరిగే సందీప్, ప్రధాన కార్యదర్శి మద్దూరి రాజు, సహాయ కార్యదర్శులు బండి రాజ్‌కుమార్, బండ్ల రాజు, ప్రచార కార్యదర్శి బండి పాపయ్య, బండి ప్రవీణ్, ఆకమిటీ ముఖ్య సలహాదారులు కడకంచి మల్లేశం, కడకంచి ఉప్పలయ్య, కడకంచి గట్టయ్య, గొర్ల కాపర్ల సంఘం అధ్యక్షుడు గొరిగె సత్తయ్య, బయన్న, కార్యవర్గ సభ్యులు కడకంచి రానా ప్రతాప్, జిగురు ఉపేందర్,బర్ల సత్తయ్య, బండి మల్లేష్, చండీశ్వర కురుమ యువసేన యూత్ కమిటీ గౌరవ అధ్యక్షులు గొర్రె మల్లేష్, అధ్యక్షులు గొరిగె రాజు, ఉపాధ్యక్షులు గొరిగె జంపన్న, గొరిగె సంపత్(కృష్ణ)లు ఈకార్యక్ర మంలో పాల్గొన్నారు.



రాష్ట్ర స్థాయికి ఎంపికైన పీవీఆర్ విద్యార్థులు

నవతెలంగాణ-లింగాలఘనపురం



జనగామ జిల్లా కేంద్రంలో విశ్వం ఎజుటెక్ వారు ఆదివారం నిర్వహించిన జోనల్ స్థాయి అబాకస్ మాథ్స్ పరీక్షలలో మండలం లోని వనపర్తి గ్రామంలో పీవీఆర్ పాఠశాల నుండి స్టార్ జూనియర్ విభాగంలో ఇద్దరు విద్యార్థులు, సబ్ జూనియర్ విభాగంలో ముగ్గురు విద్యార్థులు సీనియర్ విభాగంలో ఇద్దరు విద్యార్థులు పాల్గొన్నారు. పీవీఆర్ పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు స్టార్ జూనియర్ విభాగంలో సుధగాని స్నితిక, రెండవ తరగతి మొదటి స్థానంలో, సీనియర్ విభాగంలో గడ్డం రుద్ర 5వ తరగతి రెండవ స్థానంలో రాష్ట్రస్థాయికి ఎంపి కయ్యారన్నారు. మిగతా విద్యార్థులు కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అభినందన సర్టిఫికెట్ సాధించారు. ఈసందర్భంగా విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు. ఈవిద్యార్థులకు చక్కగా ట్రైనింగ్ అందజేసిన మాథ్స్ టీచర్ కోల శ్రీనివాస్‌ని పాఠశాల యాజమాన్యం, తల్లిదండ్రులు, తోటి ఉపాధ్యాయులు అభినందించారు.

నవతెలంగాణ 5
మహబూబాబాద్
సోమవారం జనవరి 06, 2025 www.navatelangana.com

బీసీలకు 55 శాతం రిజర్వేషన్ కేటాయించాలి..

- అసెంబ్లీ కో-ఆర్డినేటర్ బండి శ్రీనివాస్

నవతెలంగాణ- మరిపెడ



రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో బీసీలకు 55 శాతం రిజర్వేషన్ కల్పించాలని డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గం కో-కన్వీనర్ బండి శ్రీనివాస్ కోరారు. ఆదివారం హైదరాబాద్ గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌ను శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో బీసీలకు రిజర్వేషన్ కల్పించకుండా కేసీఆర్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఆప్రభుత్వాన్ని ప్రజలు ఓడించి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనకు పట్టం కట్టారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో 55 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని మనం ఇచ్చిన హామీని అమలు చేయాలని ఆయన కోరారు. ఆయన విజ్ఞప్తి మేరకు స్పందించిన టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఆ మేరకు తప్పకుండా చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలనలో ఉందని ముఖ్యమంత్రితో చర్చించాక నిర్ణయిస్తామన్నారు.



ఎమ్మెల్సీ నర్సిరెడ్డిని మరోమారు గెలిపించాలి

- టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు మురళీకృష్ణ
- డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-తొర్రూరు

ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా నర్సిరెడ్డిని మరోసారి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎ.మురళీకృష్ణ అన్నారు. టీఎస్ యూటీఎఫ్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఎండీ.రఫీ అధ్యక్షతన ఆదివారం స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణ యందు జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, జిల్లా కోశాధికారి నాగమల్లయ్యలు పాల్గొని నూతన డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం మరోమారు నర్సిరెడ్డిని ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించాలని, ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించాలని, తెలంగాణలో 5, 8 తరగతులలో నో డిటెన్షన్ విధానాన్ని రద్దు పరచవద్దని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం జిల్లా కోశాధికారి నాగమల్లయ్య మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు ఐటీ స్లాబ్ రేట్లు తగ్గించాలని, సేవింగ్స్ పరిధి పెంచాలని సీపీఎస్ రద్దుపరిచి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలని, పీఆర్సీ నివేదిక తెప్పించుకొని వెంటనే అమలు చేయాలని, సమ్మె చేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగుల, కేజీబీవీ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని, మినిమం టైం స్కేల్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రమేష్, మండల ఉపాధ్యక్షులు మల్లయ్య, చైతన్య, కోశాధికారి యాకేందర్, కార్యదర్శులు రాయలు, శంకర్ సభ్యులు మహేందర్, మహేష్, పల్లవి స్రవంతి, విజయ, నాగు మీరా, రంజిత్, యాకూబ్, లింగరాజు, నరసయ్య, వెంకటేశ్వర్లు ,యాకయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

7న మహాధర్నాను జయప్రదం చేయండి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు,
మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ సూర్నపు సోమయ్య



నవతెలంగాణ-మహబూబాబాద్

సమస్యల పరిష్కారానికి ఈనెల 7న సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, మున్సిపాలిటీలో లీడర్ సుర్నపు సోమయ్య కోరారు. ఆదివారం మహబూబాబాద్ పట్టణలో సీపీఐ(ఎం) పార్టీ పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారం కోసం ఎన్నో ఉచిత హామీలు ఇచ్చి వాటి పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని గ్యారెంటీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత కొన్ని హామీలను పరిమితు మేరకే అమలు చేసిందని అవి కూడా అందరికీ అందే పరిస్థితిలో లేవని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలోని 36 వార్డుల్లో ఉన్నటువంటి సమస్యలమీద సీపీఐ(ఎం) పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల మీద ఇంటింటి సర్వే కార్యక్రమం 2024డిసెంబర్ 8 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించిన విషయం తెలిసిందేనని, ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక ప్రజా సమస్యలను గుర్తించిందని ఈప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 7వ తేదీన పట్టణంలోని మున్సిపాలిటీ ఆఫీసు ముందు మహాధర్న కార్యక్రమం ఉంటుందన్నారు. ఈధర్నా కార్యక్రమానికి ప్రజలు భారీ ఎత్తున హాజరై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా సీపీఐ(ఎం) పార్టీ ఎర్ర జెండా ఎప్పుడు ముందుటుందని, ప్రభుత్వం మెడలు వంచి ప్రజల సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు పోరాటం చేస్తుందని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి బానోతు సీతారాంనాయక్, ఏరియా శాఖ కార్యదర్శులు అన్వేష్, ఉమారాణి, అనూష, గోపీచంద్, శ్రావణి, తేజవత్ నీలా, బేబీ, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

సీపీఐ(ఎం) నాయకులు గంధసిరి శ్రీనివాస్

నవతెలంగాణ - కురవి:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్న ఇందిరమ్మ పథకం కింద ప్రతి పేదవాడికి ఇండ్లు పార్టీలకతీతంగా గ్రామంలో క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఆదివారం మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) పార్టీ కురవి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే గ్రామపంచాయతీ నుంచి గాంధీ విగ్రహం వరకు సర్వే నిర్వహించచారు. ఈ సందర్భంగా గంధసిరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని, వాటిని తక్షణమే అమలు చేయాలన్నారు. ఈనెల 7వ తేదీన జరగబోయే తహసీల్దార్ ఆఫీస్ ముట్టడిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ కురవి గ్రామ కార్యదర్శి కట్ల కృష్ణయ్య, నాయకులు గంధసిరి జ్యోతిబసు, కొలిపాక వీరేందర్ నిమ్మశెట్టి మురళి, బానోతు బాలు తదితరులు పాల్గొన్నారు.

27వరోజుకు చేరిన ఎస్ఎస్ఏ ఉద్యోగుల దీక్ష

నవతెలంగాణ-మహబూబాబాద్

సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న నిరసన దీక్ష ఆదివారం 27వ రోజుకు చేరుకుంది. దీక్షా శిబిరాన్ని డాక్టర్ రవీందర్ సందర్శించి మద్దతు తెలిపారు. ఈసందర్భంగా డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు మాట ఇచ్చి తప్పడం వలన విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకి అన్యాయం జరిగిందని, గత సంవత్సరం సమ్మె చేస్తున్న కాలంలో అప్పటి పీసీసీ అధ్యక్షులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాటని నిలబెట్టుకుంటారని ఆశిస్తున్నానన్నారు. ఈకార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు మహంకాళి వీరన్న, కేజీబీవీ ప్రత్యేక అధికారులు సరస్వతి, నీలిమ, స్రవంతి, వివిధ విభాగాల ఉద్యోగులు భాస్కరరావు, గణేష్, నారాయణ, నవీన్, రాజశ్రీ, రవి, రమేష్, విజయలక్ష్మి, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



కర్తవ్య బోధనాస్త్రం భగవద్గీత..

- ఎమ్మెల్యే మురళీనాయక్‌కు భగవద్గీత బహుకరణ
- మంత్రివర్గంలో చోటు కల్పించాలి
- శంతన్ రామరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్రకార్యదర్శి

నవతెలంగాణ-మహబూబాబాద్



కర్తవ్య బోధనాస్త్రం భగవద్గీత అని నూతన సంవత్సరంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్‌కు మంత్రివర్గంలో చోటు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్రకార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం మహబూబాబాద్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్‌కు భగవద్గీతను బహుకరించారు. అనంతరం క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ భగవద్గీత ఉపనిషత్తుల సారమని, గీతా పఠనం లక్ష్యసాధనకు, పాపహరణకు మార్గమని అన్నారు. ఎమ్మెల్యేగా తన నియోజకవర్గ అభివృద్ధికోసం మురళీనాయక్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. వైద్యునిగా మనుషులను బాగుచేసిన మురళీనాయక్ వ్యవస్థలో ఉన్న అవినీతిపై యుద్ధం ప్రకటించి పేదప్రజల హృదయాల్లో నిలిచారన్నారు. ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేని కౌరవ సైన్యానికి కునుకులేకుండా పోయిందని ఎద్దేవాచేశారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టనష్టాలను తీరుస్తున్న గొప్ప నాయకుడు మురళీ నాయక్ అని కొనియాడారు. నిరంతర ప్రజాసేవకుడైన మురళీనాయక్‌కు మంత్రివర్గంలో చోటు కల్పిస్తే ఈప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. అనంతరం ఎమ్మెల్యే మురళీనాయక్ మాట్లాడుతూ ప్రజలు నాకిచ్చిన బాధ్యతను ఎన్ని ఆటంకాలు ఎదురైనా నెరవేరుస్తానన్నారు. నా ఆశ, ఆశయం, నాజీవితం బడుగుబలహీనవర్గాల అభివృద్ధికే అంకితమన్నారు. నాకోసం కష్టపడ్డ ప్రతిఒక్కరికి సరైన న్యాయం చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహ్మద్ ఆసిఫ్, గంద్రాతి మల్లేష్, గోనె శ్యామ్‌రావు, కొండి సాయికిరణ్ నేత, గుంజె హన్మంతు, బొమ్మరాజు కుమారస్వామి, రామిశెట్టి ఉప్పలయ్య, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ముట్టడికి దరఖాస్తులతో తరలిరావాలి..



- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలువాల వీరయ్య

నవతెలంగాణ -మరిపెడ

ప్రజా సమస్యల పరిష్కారం కోసం జనవరి 7న తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు లబ్ధిదారులు వ్యక్తిగత దరఖాస్తులతో తరలిరావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలువాల వీరయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మరిపెడ మండల కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో సీపీఐ(ఎం) జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈసమావేశానికి అలువాల వీరయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 48 గ్రామపంచాయతీలల్లో, 20 గ్రామాలలో, మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని ఐదు వార్డులలో సిపిఐ(ఎం) బృందం 8 టీంల ద్వారా సర్వే నిర్వహించినట్లు తెలిపారు. ఈ సర్వేలో కొన్ని సమస్యలు మా దృష్టికి వచ్చినట్లు వాటి వివరాలను ఆయన వెల్లడించారు. మండలంలో వీరారం, ఉల్లెపల్లి, తాళ్లఊకల్, తదితర గ్రామాలలో దళితులకు పట్టాలు ఇచ్చారు కాని అట్టి భూమి ఎక్కడుందో ఇంతవరకు ప్రభుత్వాలు చూపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారంతా వ్యక్తిగత దరఖాస్తులతో తహసిల్దార్ కార్యాలయం ముందుకు ధర్నాకు రావాలని ఆయన దళితులకు పిలుపునిచ్చారు. అంతేగాక ప్రజాపాలన లో ప్రజలు గ్యాస్, విద్యుత్తు, ఆసరా పింఛన్లు, కౌలు రైతులు, తదితర సమస్యలపై ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకొని సంవత్సరం పూర్తయిందని తెలిపారు. కాని ఇందులో తండాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, అట్టడుగు వర్గాల ప్రజలకు ఇంకా కొంతమందికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అమలు కావడం లేదన్నారు. విద్యుత్ అధికారులకు, గ్యాస్ ఏజెన్సీల వద్ద ఫిర్యాదు చేసినా అధికారులకు, ఇతర డిపార్ట్మెంట్ల అధికారులు పట్టించుకోలేదని విమర్శించారు. మున్సిపాలిటీ పరిధిలోని మైనార్టీ కాలనీ, బొత్తల తండా, కుణ్య తండా, మందుల కాలనీ, ఇందిరానగర్, తదితర ప్రాంతాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని తేలిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. లేనిఎడల ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాన్ని మరింతగా ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండగానిమధుసూదన్, పార్టీ ఆర్గనైజర్ బాణాల రాజయ్య మండల కమిటీ నాయకులు జిన్న లచ్చన్న, కొండ ఉప్పలయ్య, ఇతర ప్రజా సంఘాల నాయకులు నవిలే వెంకన్న, వడ్లకొండ ఉప్పలయ్య, అనపర్తి ఉపేందర్, తదితరులు ఉన్నారు.



నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-గూడూరు

నవతెలంగాణ క్యాలెండర్‌ను మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జిల్లా కేంద్రంలో ఆవిష్కరించారు ఈసందర్భంగా ఎమ్మెల్యే మురళీనాయక్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికితీయడంలో నవతెలంగాణ పత్రిక ముందు అడుగులో ఉంటుందని, ప్రజా గొంతుకగా ముందు అడుగులో ఉంటుందన్నారు నవతెలంగాణ సిబ్బందిని అభినందించారు. ఈకార్యక్రమంలో మహబూబాద్ జిల్లా స్టాఫర్ మార్నేని నరసింహారావు, సీనియర్ విలేకరులు గూడూర్ విలేఖరి అబ్బు మహేందర్‌రెడ్డి, బయ్యారం విలేఖరి ఇస్లావత్ నరేష్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బుడిగ సతీష్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు, భూపతి శ్రీనివాసులు పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మాణ పనులు చేపట్టాలి

ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతి

నవతెలంగాణ-బయ్యారం:



మండల పరిధిలోని బాలాజీపేట, తిర్రీతండా వద్ద కల్వర్టు నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతూ ఆదివారం మం డల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేయడం జరిగిందని వారు తెలిపారు. మండలంలోని పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని వారు తెలిపారు. ఈసందర్భంగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మండలంలోని సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తిని రామ్మూర్తి గౌడ్, మాజీ ఎంపీటీసీ సనప సోమేశ్, మాజీ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోలేబోయిన వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పూసం మనీ, నాయకులు తోట్టి అశోక్, పర్శిక రాజు తదితరులు పాల్గొన్నారు.



ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలుకు కమిషన్‌ను ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండల ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ఆవరణలో మండల ఫోరం అధ్యక్షులు చాగంటి కిషన్ అధ్యక్షతన ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట్ర చైర్మన్ గోధుమల కుమారస్వామి పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులందరికీ నివాస స్థలాలను కేటాయించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పెన్షన్లు మంజూరు చేయాలని, సమస్యల పరిష్కారానికి వెంటనే కమీషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రౌండ్ టేబుల్ సమావేశం తీర్మాణాలు తెలంగాణను సాధించుకున్నాక కెసిఆర్ ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో కళాకారుల పేరుతో కేవలం 350 మందికే కొలువులు ఇచ్చారే తప్పా మెజారిటీ పోరాటయోధులను మరిచిపోయారని, తీవ్ర నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేసారు. ఉద్యమంలో పాల్గొనని వారిని అధికారంలోకి తీసుకొని అందలాలు ఎక్కించారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారిని గుర్తించేందుకు ఒక కమిటీని నియమించి తద్వారా ఉద్యమకారులను గుర్తించాలని, గౌరవప్రదంగా గుర్తింపు కార్డులను మంజూరు చేయాలని, ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాన్ని ఇచ్చి పక్కా గృహాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక కన్వీనర్ సోమ రామ్మూర్తి, భారత్ బచావో జాతీయ కమిటీ సభ్యులు జైసింగ్ రాథోడ్, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గడ్డం సదానందం, పీసీసీ సభ్యులు దస్రునాయక్, తాజా మాజీ సర్పంచ్‌లు భట్టు శ్రీనివాస్, శ్రీరామోజు మహేశ్వరాచారి, ఉద్యమకారుల ఫోరం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాంకాల కట్టమల్లు, ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్, విద్యార్థి, యువజన జేఏసీ పూర్వ కన్వీనర్ దండు శ్రీనివాస్, కర్నూరపు మురళి, మహమ్మద్ అంకూస్, ఏల్పుగొండ మధుకర్, ఒర్రె యాకన్న, చిట్యాల వీరన్న, బాలు మోహన్, వేం నరసింహారెడ్డి, సోమారపు వెంకటయ్య, జనిగల పరమేశ్వర్, గాండ్ల మల్లేందర్, మందుల పరశురాములు, షేక్.ఇమామ్, ఫైండ్ల యాకయ్య, నాగరబోయిన చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

హమాలీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



నవతెలంగాణ-గార్ల:

సివిల్ సప్లై హమాలీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, సివిల్ సప్లై హమాలీ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు అంబటి వీరస్వామిలు డిమాండ్ చేశారు. సివిల్ సప్లై హమాలీలు, జీసీసీ హమాలీల యూనియన్ జేఏసీ సమ్మె పిలుపులో భాగంగా 5వ రోజు స్థానిక సివిల్ సప్లై గోడాను వద్ద సివిల్ సప్లై హమాలీ యూనియన్ (సీఐటీయూ) అధ్వర్యంలో శనివారం ఆందోళన నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పౌర సరఫరాల శాఖ ద్వారా పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం, ఇతర నిత్యవసర వస్తువులను ఎగుమతులు, దిగుమతులు చేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్న హమాలీ కార్మికులకు పెంచిన ఎగుమతి, దిగుమతి ధరలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు వి.ఇస్తారి, సర్వయ్య, లక్ష్మీ, ముత్తయ్య, సునీల్, అంజయ్య తదితరులు ఉన్నారు.

నత్త నడకన ఇందిరమ్మ ఇండ్ల సర్వే..!

- మండలంలో 15వేల 166 దరఖాస్తులు..
- మున్సిపాలిటీలో 4722 దరఖాస్తులు
- కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే
- ఇందిరమ్మ కమిటీల ఆమోదంతోనే మంజూరి

నవతెలంగాణ-తొర్రూరు



ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు కోసం అర్హులైన లబ్దిదారులను గుర్తించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న సర్వే నత్తనడకన సాగుతుంది. డిసెంబర్ 31 లోగా సర్వే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ నేటికీ సర్వే తొర్రూరు మండల కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో 16 వార్డుల్లో 4 వేల722 దరఖాస్తులు, మండల పరిధిలోని 29 గ్రామపంచాయతీలలో 15 వేల 166 మంది లబ్దిదారులు ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా పేదలకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి మూడు విడతలుగా రూ.ఐదు లక్షలు అందించనుంది. ఈనేపథ్యంలో ప్రజా పాలనలో భాగంగా స్వీకరించిన దరఖాస్తుల ఆధారంగా అర్హులను గుర్తించనున్నారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి ప్రత్యేక ఐడి సంఖ్యను ప్రభుత్వం కేటాయించింది. ప్రభుత్వం తయారుచేసిన ఇంటి నమూనా ప్రకారమే లబ్దిదారులు ఇల్లు నిర్మించుకోవాల్సి ఉంటుంది. కనీసం 400 చదరపు అడుగుల స్థలం ఉండాలన్నారు. అధికారులు సర్వే కోసం దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లిన సమయంలో వారు లేకపోవడం, సర్వర్ సమస్యతో కొంత జాప్యం జరుగుతుందని అధికారులు పేర్కొంటున్నారు. అర్హులను ఎంపిక చేసేందుకు జరుగుతున్న సర్వేలో దరఖాస్తుదారుడు వివరాలు, ఇంటి స్థలం వివరాలను ఇందిరమ్మ ఇళ్ల యాప్‌లో పొందుపరుస్తున్నారు.

మార్పులు చేసుకునే అవకాశం కరువు

ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం అందిస్తున్న తరుణంలో దరఖాస్తు చేసుకోని వారికి నేటి వరకు కూడా మళ్లీ అవకాశం కల్పించలేదు. దరఖాస్తు సమయంలో తప్పులు దొర్లినా నివాసం ఓచోట ఉండి.. ఇంటి స్థలం మరోచోట ఉన్నవారికి కూడా అవకాశం కల్పించాల్సి ఉంది. కాని చేర్పులు, మార్పులు చేసుకునేందుకు అవకాశం లేకపోవడంతో ఎంతోమంది ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అర్హత కోల్పోయే అవకాశం ఉంది. సర్వే అనంతరం వచ్చిన జాబితాను ఇందిరమ్మ కమిటీలకు అందజేస్తారు. కమిటీ సభ్యులు జాబితాలోని పేర్లను పరిశీలించి వారు అర్హులోకాదో నిర్ణయిస్తారు. కమిటీ ఆమోదం తర్వాతే అర్హులకు ఇండ్లు మంజూరీ చేస్తారు.

-పేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి..



ప్రభుత్వం మంజూరు చేసే ఇందిరమ్మ ఇళ్లను ముందుగా ఇండ్లు లేని పేదవారికి మొదటి ప్రాధాన్యత అవకాశం కల్పించాలి. ఎన్నో ఏండ్లుగా ఇళ్ల కోసం పేద వారు ఎదురు చూస్తున్నారు. వారిని దృష్టిలో ఉంచుకొని పైరవీలకు, సిఫార్సులకు తావు లేకుండా అర్హులైన పేదలందరికీ మొదటి అవకాశం కల్పించాలి.

బొల్లం అశోక్, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు, తొర్రూరు

దరఖాస్తు చేసుకొని వారికి అవకాశం కల్పించాలి



ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకోని వారికి అవకాశం కల్పిస్తే వారు ఇండ్ల కోసం దరఖాస్తు చేసు కుంటారు. చాలా మంది అర్హులు దరఖాస్తు చేసుకోలేదు. వారిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం అవకాశం కల్పించాలి. సర్వేలో నిజమైన అర్హులను గుర్తించి వారికి అవకాశం కల్పించాలి.

తమ్మెర విశ్వేశ్వరరావు, సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు, తొర్రూరు

ప్రభుత్వం ఆప్షన్ ఇవ్వాలి



ఇందిరమ్మ ఇండ్ల కోసం కొత్త వారిని ఎంపిక చేసేందుకు, మార్పులు చేర్పులు చేసేందుకు ప్రభుత్వం ఆప్షన్ ఇవ్వాలి. సర్వేలో లబ్ధి దారుల దరఖాస్తులను పరిశీలించి తప్పులను గుర్తించి కలెక్టర్‌కు నివేదిక ఇచ్చాం. ప్రభుత్వం నుండి ఆప్షన్ రాగానే కొత్త దరఖాస్తుల స్వీకరణ చేపడుతాం.

పి.శాంతి కుమార్, మున్సిపల్ కమిషనర్ తొర్రూర్



ఉపాధిలో అక్రమాలకు చెక్

అందుబాటులోకి జన్ మన్ రేగా యాప్

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఉపాధి హామీ పనుల్లో పార దర్శకత పెంచి అక్రమాలకు తావివ్వకుండా ప్రభుతాలు అనేక సంస్కరణలు తెస్తున్నాయి. పనులు జెన్స్ నిర్వహణ, అమలు, డబ్బు చెల్లింపు విషయంలో కాంక్రమేణా అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. కూలీల వేతనాలు దుర్వినియోగం కాకుం డా లబ్ధిదారుడికి బ్యాంకు, పోస్టాఫీస్ ఖాతాలు తెరిచి నేరుగా చెల్లింపులు చేస్తున్నాడు. అయితే ఒకటి రెండు, మూడు ఖాతాలు ఉండటంతో ఎందులో జమ చేశారో తెలుసు కోవడం ఇబ్బందిగా మారింది. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం కొత్తగా 'జన్మ నేగా యాప్ ను అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్ ద్వారా కూలీలు ఎన్ని రోజులు వని చేశారు. ఎంత కూలీ వచ్చింది..? ఎక్కడ పనులు జరిగాయి. ఎన్ని డబ్బులు చెల్లించారు. ఇంకెంత చెల్లించాలి.. వంటి పూర్తి సమాచారం తెలుసుకోవచ్చు,

ప్లే స్టోర్ నుంచి జన్మనేగా యాప్ డౌన్లోడ్ చేసుకొని ఇన్స్టాల్ చేసుకోవాలి, ఇందులో కూలీల వేతనాలు, పని దినాలకు సంబంధించిన ఆప్షన్ ఎం మీద చేసుకోవాలి. రాష్ట్రం, జిల్లా, మండలం, పంచాయతీ, కుటుంబం బడి వివరాలు నమోదు చేయాలి. పేమెంట్ ఆప్షన్లోకి వెళ్లి వ్యక్తి పేరు మీద క్లిక్ చేస్తే ఎక్కడ పని చేశాడు. పని దినాల సంఖ్య. ఎంత చేత నం, ఎప్పుడు జను చేశారు. ఏ బ్యాంకులో వేశారు వివరాలు ఉంటాయి. ఉపాధి హామీ డబ్బులు జను కాకుంటే సదరు లబ్ధిదారుడి ఖాతాకు సంబంధించి ఆధార్ లింకు అయిందా, ఆధార్‌లో పోలిన విధంగా బ్యాంకు వివరాలు ఉన్నాయా ? ఆధార్ బ్రిడ్జ్ పేమెం సిస్టం (ఏబీపీఎస్) లింక్ అయిందో లేదో వివ రాలు సరి చూసుకోవచ్చు. ఒకవేళ అన్నీ లింకైతే పచ్చరంగులో రైట్ గుర్తు ఉంటుంది. లేదంటే ఎక్కడ సమస్య ఉందో అక్కడ ఎరుపు రంగు గుర్తు చూపుతుంది. జాబ్ కార్డులో కుటుంబ సభ్యుల వివరాలు ఉంటాయి. అందుకు అటెండెన్స్ ఆప్షన్ ఎంపిక చేసుకోవాలి. ఏ ఆర్థిక సంవత్సరంలో ఎన్ని రోజుల పని చేశారు. ఎవరెవరు ఎన్ని రోజులు పనిచేశాలో వివరాలు కనిపిస్తాయి.

మండలంలో 8,967 వేల జాబ్ కార్డులు

మండలంలో మొత్తం 15 గ్రామాలు ఉండగా.. మొత్తం 8976 వేల జాబ్ కార్డులు ఉన్నాయి. ఈ ఏడాదిలో లక్ష పనిదినాల లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించగా, ఇప్పటి వరకు 50 వేలపనిదినాలు కల్పించారు.దీంతో అందు బాటులోకి జన్మన్దేగా యాప్ 6,578 కుటుంబాలకు లబ్ధి చేకూరింది. పూర్త యిన కూలీ పనులకు సంబందించి రూ.3 కోట్లు చెల్లించారు.



సివిల్ సప్లై హమాలీల డిమాండ్లు పరిష్కరించాలి : ధర్మ సమాజ పార్టీ

నవతెలంగాణ-చిట్యాల

సివిల్ సప్లై హమాలీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ధర్మ సమాజ పార్టీ జిల్లా అధ్యక్షులు కొత్తూరు రవీందర్ అన్నారు. ఆదివారం మం డల కేంద్రంలో ఐదు రోజుల నుండి సివిల్ సప్లై హమాలీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ పెరిగిన సివిల్ సప్లై హమాలీ రేట్ల ను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. సంబంధించిన జీవోను విడుదల చేసి, ప్రతి కార్మికుడికి ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. ఇన్సూరెన్స్, రిటైర్మెంట్ అయిన వారికి ప్రతి నెల రూ.10వేల పెన్షన్ ఇవ్వాలని అన్నారు. దసరా పండగ బోనస్ రూ.6,500 నుండి రూ.10000కు పెంచాలని కోరారు. 40 సంవత్సరాలుగా హమాలీ పని చేస్తున్న వారిని నాలుగవ తరగతి ఉ ద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల శ్రీనివాస్, మండల కన్వీనర్లు గుండా ఓంకార్, మండల అధ్యక్షులు పర్ల పల్లి కుమార్, మండలం ఉపాధ్యక్షులు పుల్లఅశోక్ , జిల్లా నాయకులు అశోక్ , హమాలి కార్మికులు సరిగొమ్ముల సురేష్, సమ్మయ్య, నర్సయ్య, సాంబయ్య, నాగరాజు, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్కకు ధన్యవాదాలు

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కత్తెరపల్లి భాస్కర్

నవతెలంగాణ- ములుగు




ములుగు గ్రామపంచాయతీని ములుగు మున్సిపాలిటీగా మారుస్తూ క్యాబినెట్ ఆమోదం తెలిపినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి ధనసరి సీతక్కకి జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్‌కు కాంగ్రెస్ పార్టీ ము లుగు జిల్లా అధికార ప్రతినిధి కత్తర పెల్లి భాస్కర్ ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ములుగు ప్రజల సుదీర్ఘ స్వప్నం ఫలించిందన్నారు. నూతన మున్సిపాలిటీగా ములుగు అవతరించబోతుంద ని అన్నారు. ఇప్పటివరకు గ్రామ పంచాయతీగా ఉన్న ములుగును మున్సి పాలిటీగా మారుస్తూ శనివారం క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. రెండు మూడురోజుల్లో అధికారిక ప్రక్రియ పూర్తికాగానే ములుగు మున్సిపాలిటీగా అవతరిస్తుందని అన్నారు. అప్పటి ప్రభుత్వం ములుగును మున్సిపాలిటీగా ఏర్పాటు చేసేందుకు చిత్తశుద్ధిగా పనిచేయలేదని, రెండు సంవత్సరాలుగా ఈ అంశం పెండింగ్ లోనే ఉండిపోయిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే మంత్రి సీతక్క ములుగును మున్సిపాలిటీగా మార్చేందుకు కృషి చేసినట్టు చెప్పారు. మున్సిపాలిటీ కలనెరవేరడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సం బరాలు చేసుకున్నారు. ములుగు మున్సిపాలిటీ కళా సహకారానికి కృషిచేసిన మంత్రి సీతక్కకు ధన్యవాదాలు తెలిపారు.

రైతన్నను దగా చేసిన కహానీల కాంగ్రెస్

బీఆర్ఎస్ ములుగు నియోజక వర్గ ఇంచార్జీ బడే నాగజ్యోతి

నవతెలంగాణ -ములుగు



కట్టు కథల కాంగ్రెస్ పార్టీ రైతు భరోసాపై మాట తప్పి రైతులను దగా చేసిందని ములుగు మాజీ జడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ ములుగు నియోజక వర్గ ఇంచార్జీ బడే నాగజ్యోతి విమర్శించారు. ఆదివారం బడే నాగజ్యోతి ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజు ల్లోనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని వాగ్దానం చేసి నేడు మాట త ప్పారన్నారు. రైతులకు ఎడాదికి రూ. 15000 ఇస్తా మని మ్యానిఫెస్టోలో చేర్చి ఇప్పుడు రూ.12000కు పరిమితం చేయడం రై తులను వంచిం చడమేనన్నారు. రైతులకు, కౌలు రైతులకు ఇచ్చిన హామీలను నేరవేర్చ కుండా రేవంత్ రెడ్డి సర్కారు యావత్తు రైతాంగాన్ని మోసం చేస్తున్నారని వి మర్శించారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఏడాదిపాటు కాలయాపన చేసిన రేవంత్ రెడ్డి ఇప్పుడు కొర్రీలు, కోతలు పెడుతున్నారని ఆరోపించారు. నిబంధల సాకు చూపిస్తూ రైతు భరోసాను కేవలం రూ.12000కు కుదిం చడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు భరోసాపై మాట తప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారం లోకి రావడం కోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీల అమలు కోసం ప్రజల పక్షాన ఉద్యమి స్తామని బడే నాగజ్యోతి స్పష్టం చేశారు.

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆశీర్వచనాలు

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవ్ పూర్ మండలం పలుగుల(కుంట్లం) గ్రామంలో రాగం రాజేందర్ - స్వప్న కుమార్తె సహస్విక ప్రథమ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ హాజరై సహస్వికను ఆశీర్వదించారు. ఆయన వెంట జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు జక్కు రాకేష్, మంథని నియోజక వర్గ బీసీ మహిళా ఇన్చార్జి గీత, మహదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాబు, యూత్ మండల అధ్యక్షులు ఎండి అలీమ్ ఖాన్, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

పర్యాటక పటంలో... కోటగుళ్ళు, గణపసముద్రానికి చోటు

తెలంగాణ టూరిజం విడుదల చేసిన వీడియోలో స్థానం
ప్రపంచవ్యాప్తంగా ప్రచారం నిర్వహించనున్న పర్యాటకశాఖ

నవతెలంగాణ-గణపురం





తెలంగాణ ప్రభుత్వం పర్యటక శాఖ ఆధ్వర్యంలో పర్యాటకులను ఆకర్షించేందుకు ప్రచారం కోసం చిత్రీక రించిన వీడియోలో జయ శంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు కాకతీయులు నిర్మించిన గణపసముద్రం సరస్సు మత్తడికి చోటు దక్కింది. ప్రభుత్వం మొదటిసారి పర్యాటక అందాలు, వారసత్వ కట్టడాలుగా పేరొందిన కాకతీయుల గణపురం కోటగుళ్లు, గణప సముద్రాలకు సముచిత స్థానం కల్పించింది. రామప్ప దేవాలయం, భూదాన్ పోచంపల్లి, యాదగిరిగుట్ట ఆలయం, పాండవుల గుట్ట, నాగార్జునసా గర్, జోడేఘాట్ లోయ, నల్లమల అమ్రాబాద్ టైగర్ రిజర్వ్, కిన్నెరసామి వైల్డ్ లైఫ్ సాంక్షురి, ప్రాజెక్టు కొమురం భీం ప్రాజెక్టు, ఎస్సారెస్పీ(నందిపేట), బ్యాక్ వాటర్స్ తెలంగాణ అవే ట్యు వీడియో చిత్రంలో ఉండగా రాష్ట్రంలోని ముఖ్య పర్యా టక ప్రాంతాల సరసన గణపురం కోటగుళ్ల (గణపేశ్వరా లయ సముదాయం), గణప సముద్రాలను వీడియో చిత్రంలో అవకాశం కల్పించారు. సుమారు నిమిషం నిడివి గల పర్యటకశాఖ ప్రచార వీడియోలో వాటి ఖ్యాతిని ప్రపం చానికి చాటిచెప్పారు. పర్యటకశాఖ వెబ్ సైట్ లో పొందు పరిచారు. గత 18 సంవత్సరాలుగా కోటగుళ్ల పరిరక్షణ క మిటీ ఆధ్వర్యంలో ఆలయ నిర్వహణ కొనసాగుతుండగా ఎట్టకేలకు పర్యాటక పటంలో చోటు దక్కడం పట్ల కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ హర్షం వ్యక్తం చేసింది.

ములుగు లయన్స్ క్లబ్‌కు అవార్డులు

బెస్ట్ సెకండ్ సెక్రెటరీగా ములుగు లయన్ సెక్రటరీ చుంచు రమేష్

నవతెలంగాణ- ములుగు

హనుమకొండ జిల్లా చింతగట్టులోని కెఎల్ఎం కన్వెన్షన్‌లో ఆదివారం లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 ఎఫ్, రీజన్ వన్ పెద్దిస్ రీజన్ మీట్ కార్య క్రమం అంగరంగ వైభవంగా జరిగింది. మూడు జోన్లలో 12 లయన్స్ క్లబ్బులు పాల్గొని వారి సేవా కార్యక్రమాలు బ్యానర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కాగా ములుగు లయన్స్ క్లబ్ చేసిన సేవా కార్యక్రమాలకు అనేక అవార్డులు వరించాయి. ఫస్ట్ బెస్ట్ స్కార్పు బుక్,సెకండ్ బెస్ట్ ఫోటో ఎగ్జిబిషన్,సెకండ్ బెస్ట్ నీడ్ బేసిక్ ఆక్టివిటీస్, అంగర్ రిలీఫ్ అవార్డులతోపాటు సెకండ్ బెస్ట్ సెక్రెటరీగా చుంచు రమేష్ ములుగు లయన్స్ క్లబ్ సెక్రెటరీ రీజన్ మీట్‌లో ముఖ్య అతిథుల చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ఫైన్ హాస్పిటల, కిమ్స్ ఆర్థోపెటిక్ సర్జన్ డాక్టర్ ఏవి గురువారెడ్డి రీజన్ చైర్‌పర్సన్ పెద్ది రేవతి మాట్లాడారు. రూరల్ ఏజెన్సీ ప్రాంతాలలో ములుగు లయన్స్ క్లబ్ సేవ కార్యక్రమాలు అవసరార్థులకు అందించడంలో ముందున్నారని అన్నారు. కంటి, డయాబెటిక్ పరీక్షలు, చలికాలంలో చలి దుప్పట్లు పంపిణి,స్కూల్ విద్యార్థులకు నోట్ బుక్స్, ఆల్‌ఇన్‌వన్ బుక్స్, స్కూల్ బ్యాగ్స్ పంపిణి చేస్తున్నారని క్లబ్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో టి 20 ఎఫ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కుందూరు వెంకట్ రెడ్డి, మల్టిపుల్ కౌన్సిల్ సెక్రెటరీ ఎన్ వెంకటేశ్వరరావు, ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కె చంద్రశేఖర్ ఆర్య సెకండ్ వై డిస్ట్రిక్ట్ గవర్నర్ నరహరి సుధాకర్ రెడ్డి, పిడిజీలు సుధాకర్ రెడ్డి, పొట్లపల్లి శ్రీనివాసరావు,కన్నా పరశురాములు, ముచ్చ రాజిరెడ్డి, 320 ఎఫ్ జిల్లా క్యాబినెట్ మెంబర్లు ములుగు లయన్స్ క్లబ్ సభ్యులు ప్రెసిడెంట్ లయన్ మెరుగు రమేష్ సెక్రెటరీ లయన్ చుంచు రమేష్ కోశాధికారి ఎస్ రవీందర్ రెడ్డి, లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

అమాయక ఆదివాసీల ప్రాణాలను బలిగొంటున్న మావోయిస్టులు

జిల్లా ఎస్పీ శబరిష్

నవతెలంగాణ-వెంకటాపురం

అటవీ ఉత్పత్తుల కోసం వెళుతున్న గిరిజనులు మావోయిస్టులు అమర్చిన మందుపాత్రల కు బలవుతున్నారని ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ ఆరోపించారు. ఆదివారం అటవీ ఉత్పత్తుల సేకరణక కోసం కర్రేగుట్ట అటవీ ప్రాంతంలోని చెలి మెల గ్రామానికి వెళ్తున్న వెంకటాపురం మండలం అంకన్నగూడెం గ్రామానికి చెందిన అమాయక ఆదివాసీ బొగ్గుల నవీన్ మావోయిస్టులు అమర్చిన మందు పాతర పేలి గాయాలయ్యాయి. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడారు. మావోయి స్టులు తమ ఉనికిని చాటుకో వడంలో బాగంగా సాధారణ ప్రజలను, యాత్రి కలను, భక్తులను, అటవీ ఉత్ప త్తుల సేకరణకి వెళ్లే ఆదివాసీలను సైతం టార్గెట్ చేస్తున్నారని అన్నారు. ప్రజలు నిత్యం నడిచే కాలి బాటల వెంబడి మందుపాత రలను అమర్చి వారి ప్రాణాలను బలిగొంటున్నారని తెలిపారు. గత సంవత్సరం జూన్‌లో మావోయిస్టులు అమర్చిన మందుపాతరలు పేలి దైవ దర్శనం కోసం కర్రేగుట్ట మీదకి వెళ్లిన వెంకటాపురం మండలం చొక్కాల గ్రామానికి చెందిన దర్ర సునీత తీవ్ర గాయాలుపాలైందని అన్నారు. అదే నెలలో కొంగల అటవీ ప్రాం ంలో వంటచేరుకు కోసం వెళ్లిన వాజీడు మండలం, జగన్నాధపురం గ్రామానికి చెందిన ఇల్లందుల ఏసు మరణించినట్టు గుర్తు చేశారు. కర్రేగుట్టలను గేరిల్లా బేస్ గా మార్చే ప్రయత్నంలో భాగంగా మావోయిస్టులు అమాయక ప్రజలను టార్గెట్ చేస్తూ మందుపాతరలు అమర్చుతున్నారని అన్నారు. వెంకటాపురం, వాజేడు మండలలోని ప్రజలు అటవీలోకి వెళ్ళినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అనుమానస్పదంగా మందుపాతరాలు కనిపిస్తే వెంటనే పోలీసులకి స మాచారం ఇవ్వాలన్నారు.ప్రజలు ఎవరు బయపడవద్దని, ములుగు ప్రజల రక్షణ కోసం ములుగు పోలీస్ నిరంతరం పనిచేస్తుందని అన్నారు. బాంబు డిస్పోసల్ తనిఖీ బృందాలతో నిరంతరంగా కర్రేగుట్ట అటవీ ప్రాంతంలో తనిఖీలు చేస్తున్నా యని తెలిపారు. ఇలాంటి చట్టవ్యతిరేక పనులకి పాల్పడుతున్నా మావోయిస్టులకి ప్రజలు ఎవరు సహకరించవద్దు అన్నారు. అమాయక ఆదివాసీల మీద జరుగు తున్న దాడులు పునరావృతం కాకుండా ప్రజా సంఘాలు, ఈ సంఘటన పై స్పందించాలని కోరారు.

పత్తి రైతులను నిండా ముంచుతున్న దళారులు

కేంద్రం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక చట్టాలతో నష్టం
యువైఎఫ్ఐ అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్

నవతెలంగాణ-మల్హర్‌రావు



కాటారం డివిజన్ లోని పల్లెల్లో రైతుల నుంచి పత్తి పంటను మద్దతు ధర కంటే తక్కువ ధరకు విక్రయిస్తూ రైతులను నిలువుగా ముంచుతున్నారని భారత ఐఖ్య యువజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్ ఆరోపిం చారు.ఆదివారం రైతుల నుంచి దళారులు కొనుగోలు చేస్తున్న పత్తిని, పత్తి పంటను విక్రయిస్తున్న రైతులను కలుసుకొని వివరాలు తెలుసుకొన్నారు. అనం తరం విలేకరులతో మాట్లాడారు గ్రామాల్లో రైతులు ఆరుగాలం కష్టపడి పత్తి పంటలు పండిస్తే గిట్టుబాటు ధర లభించట్లేదని, సిసిఐ కొనుగోలు కేంద్రాలు లేవని అన్నారు. దీంతో గ్రామాల్లోనే దళారులకు పత్తి పంటను క్వింటాల్ కు రూ. 5800 నుంచి రూ.6000కు రైతులు అమ్ముకుంటున్నారని అన్నారు. ప్రభుత్వ మద్దతు ధర మాత్రం రూ.6500 నుంచి రూ. 7000 వరకు ఉందన్నారు. కేం ద్ర ప్రభుత్వం పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కేంద్రం నిర్ణయించిన ధరలకు కొనుగోలు చేయాలన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం రైతులకు 3 వ్యతిరేక చట్టాలు తెచ్చి స్వేచ్ఛామార్కెట్ పేరిట బడా కార్పొరేట్ సంస్థల కు పెద్ద పీట వేసి మధ్యదళారులను ప్రోత్సహిస్తోందని మండిపడ్డారు. కాటారం డివిజన్ పరిధి కొన్ని గ్రామాలలో అక్రమ పద్ధతులలో పత్తిని కొనుగోలు చేయడం జరుగు తుందని, సంబంధించిన అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యవసాయ, మార్కెట్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ద్వారానే అక్రమ వ్యాపారులకు అడ్డు లేకుండా పోయిందని అన్నారు. ఈ అక్రమ పత్తి వ్యాపా రానికి అడ్డుకట్టు వేసి సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతులకు మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట తుడుండెబ్బ నాయకుడు పోచయ్య, తదితరులు ఉన్నారు.

నిజాలు తెలుసుకుని బీఆర్ఎస్ మాట్లాడాలి

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాజబాబు

నవతెలంగాణ-మహదేవపూర్



స్థానికంగా ఇసుక దందాకు ఆజ్యం పోసిందే పుట్ట మధు అని, అది తెలు సుకొని బీఆర్ఎస్ నాయకులు మాట్లాడాలని కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకారి రాజబాబు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇసుక రీచ్‌లు ఏర్పాటు చేసి ఇసుక అక్రమ రవాణా జరిపి కోట్ల రూపాయలు వెనకేసు కున్న బీఆర్ ఎస్ నాయకులు నేడు ఇసుక క్వారీల గురించి మాట్లాడడం వి డ్డురంగా ఉందన్నారు. అనేకమంది ప్రాణాలు పొట్టన పెట్టుకున్నారని, బీఆర్ఎస్ పాలనలో లారీల కింద చనిపోయిన కుటుంబాల పరిస్థితి నేడు ఎలా ఉందో చూడాలని హితవు పలికారు. పది సంవత్సరాల నుండి ఇసుక జీరో దందాకు తెరలేపిందే బీఆర్ఎస్ అని ఆరోపించారు. మంథని ప్రాంత అభివృద్ధి కి కేరఫ్ అడ్రస్ ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. అవినీతి జరిగితే నిజాయతీగా ప్రజల ముందు నిరూపించాలని, చిల్లర విమర్శలు చేస్తే మాత్రం ఊరుకోబోమని హెచ్చరించారు. అన్నారం బ్యారేజ్ లో జరిగిన భూ సేకరణలో చేతులు మారిన కోట్ల రూపాయల కుంభకోణం బయటకి రావాలని అన్నారు. బీఆర్ఎస్ నాయకుల అనాలోచిత నిర్ణయాల వాళ్ళ మాత్రమే బ్యారేజ్ ప్ర మాదంలో పడిందన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు నిజాలు తెలుసు కోవాలని హితవు పలికారు.



మంత్రిని విమర్శించే స్థాయి మీకు లేదు

కాంగ్రెస్ పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ కోట సమ్మయ్య

నవతెలంగాణ-మహదేవపూర్

ప్రస్తుతమున్న ఇసుక క్వారీల కాంట్రాక్టర్లు అందరూ కూడా బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన వాళ్లేనని, తమ మంత్రి ఎవరిని ఇబ్బంది పెట్టడం లేదని, ఆయనను విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నాయకులకు లేదని కాంగ్రెస్ పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ కోట సమ్మయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మతిస్థిమితం కోల్పోయి కాంగ్రెస్ పార్టీపై, పార్టీ నేతల పట్ల ఇష్టానుసారంగా మాట్లాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఆయనవెంట కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అయిత తిరుపతిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చేకూర్తి శంకరయ్య, తదితరులు ఉన్నారు.



అపూర్వ సమ్మేళనం

నవతెలంగాణ- ములుగు

మల్లంపల్లి స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రాంగణంలో ఆదివారం జిల్లా ప్రజా పరిషత్ 2021-22 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మే ళనం ఘనంగా నిర్వహించారు. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి తిరు పతి అధ్యక్షతన నిర్వహింగా ఈ సమావేశానికి 2001- 2002లో పాఠశాలకు హెచ్ఎంగా బాధ్యతలు నిర్వహించిన గోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు సుదర్శన చారి, రామ్మబ్రహ్మాచారి, సుకుమార్, విజయలక్ష్మి, చలం స్వరూప, నవీన్, సత్యనా రాయణ, రైతు స్వామి, నరేంద్ర చారి, భాస్కర్, ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. పూర్వ విద్యా ర్థులందరూ వారి 23 సంవత్సరాల తీపి గుర్తులను గుర్తు చేసుకున్నారు. ఇటీవల మరణించిన తోటి విద్యార్థులకు సంతాపం ప్రక టించారు. గతంలో కరెంట్ షాక్ తో మరణించిన సాంగపాణి కుటుంబ సభ్యు లకు రూ.78వేల ఆర్థిక సాయం అందించారు. సమావేశానికి వచ్చిన ఉపాధ్యా యులకు షీల్డ్‌తో శాలువాలతో సత్కరించారు. ప్రతి విద్యార్థిని విద్యార్థులకు షీల్డ్ లు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులకు షీల్డను దాతగా రఘు పతి, శాలువాలను రమణారెడ్డి అందించారు.

మాంజా దారం విక్రయిస్తే చర్యలు

ఎస్ఐ తాజుద్దీన్

నవతెలంగాణఏటూరు-నాగారం ఐటిడిఏ

సంక్రాంతి పండుగకు చిన్నారులు యువత ఎక్కువగా పతంగులు ఎగర వేస్తూ ఉంటారని, వారికి ప్రమాదకరమైన మాంజా దారం విక్రయించొద్దని, విక్రయిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ తాజుద్దిన్ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్రమాదకరమైన దారాన్ని వ్యాపారస్తులు ఎవరు కూడా విక్రయించకూడదని, దారాన్ని ఎవరు కూడా పతంగులకు ఉపయోగించకూడదని తెలిపారు. సంక్రాంతి సందర్భంగా గ్రామీణ ప్రాంతాలలో చట్ట వ్యతిరేకమైన కోడి పందాలు. బెట్టింగ్‌లు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా కోడిపందాల నిర్వహణ రహస్య ప్రదేశాలలో నిర్వహిస్తే తమకు సమాచారం అందించాలని కోరారు. ప్రతి ఒక్కరూ సంక్రాంతి పండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని అన్నారు. ఎలాంటి అల్లర్లు సృష్టించినా, చట్టా వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినా చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

పల్లెలో చిచ్చు పెడుతున్న ఇసుక మాఫియా ?

ఏజెన్సీ సంపదను కొల్లగొడుతున్న వలస గిరిజనేతరులు
ఏజెన్సీలో బినామీల అక్రమ వ్యాపారం ?

నవతెలంగాణ-వాజేడు



(ఫైల్)

ఏజెన్సీ మండలం వాజేడు పరిధి టేకులగూడెం, చెరు కూరు, గొర్లగూడెం గ్రామ పంచాయతీల్లో నూతన ఇసుక ర్యాంపుల నిర్వ హణ పై అనుమతులు వచ్చాయి. ఆమోదం కోసం పీసా గ్రామ సభలు కూడా ఏర్పాటు చేశారు. గతంలో పాత రాంపురం, ధర్మారం, అయ్యవారిపేటకు మూడు ఇసుక రీచ్‌లకు అను మతి వచ్చింది. ఈ క్రమంలో కొత్తగా మూడు సొసైటీలకు అనుమతులు రాగా ఇసుకమాఫియా పల్లెల్లో చిచ్చుపెడు తోంది. నెల రోజులుగా బినామీలతో అక్రమ వ్యాపారానికి తెరలేపారు. కొంతమంది తమను సొసైటీలో సభ్యులుగా తీసుకోలేదని ఇసుక ర్యాంప్‌లు రద్దు చేయాలని అడ్డగించే ప్రయత్నం చేస్తుండగా ఇసుక మాఫి యా రెచ్చిపోయి చిచ్చుపెడుతోంది. వలస గిరిజనేతరుల బి నామీల రూపంలో ప్రశాంతంగా వున్న గ్రామాల్లో డబ్బు అగ్గి రాజేస్తున్నది. దాని ఫలితంగా నేడు గ్రామాల్లో కష్టం వదిలి అక్రమ వ్యాపారాల నుండి వచ్చే డబ్బును బినామీలు విసిరే చిల్లర డబ్బులకు ఆశ పడడంతో గ్రామాల్లో విద్వేషాలు చెలరేగుతున్నాయి. గ్రామాలలో వర్గాలుగా ఏర్పడి కొట్లాటకు దిగుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. ఏజెన్సీలోకి వలస గిరిజన ఇతరులు చొరబడి ఏజెన్సీలోని సంపదను కొల్లగొట్టేందుకు ఆదివాసులను అడ్డంగా పెట్టుకుని బినామీ వ్యాపారాలు చేస్తూ కోట్ల రూపాయల కొల్లగొడుతున్నట్టు సమాచారం. ఏజెన్సీలో గిరిజనేతరులు అక్రమ వ్యాపారాలు చేయకూడదని చట్టాలు చెబుతున్నా, ఏజెన్సీలో అమాయక ఆదివాసులను అడ్డం పెట్టుకొని, వారి పేర్ల మీద లైసెన్స్ లు పొంది అక్రమంగా వ్యాపారాలు కొనసాగిస్తున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

వాహనాలను పోలీసుల తనిఖీ

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలంలో ఆదివారం ఎస్సై ప్రసాద్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. వాహన పత్రాలు పరిశీలించి సరైన డాక్యుమెంట్ లేని వారికి జరిమానా విధించడం జరిగింది. మద్యం సేవించి వాహనం నడపొద్దని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. త్రిబుల్ రైడ్ వెళ్లరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ దాట్ల కుమారస్వామి, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

నవతెలంగాణ
7
మహబూబాబాద్
సోమవారం జనవరి 06, 2025 www.navatelangana.com



ప్రజలకు సేవ చేయడమే లక్ష్యం

చిర్ర యాదగిరి జ్ఞాపకార్థంగా స్మశాన వాటిక గ్రామానికి అంకితం

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామాభివృద్ధి కోసం, పేద ప్రజల క్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని చిర్రా బ్రదర్స్ అయినా ఆగ్రామ మాజీ ఉపసర్పంచ్ చిర్ర యాకాంతంగౌడ్, చిర్రా వెంకట్‌గౌడ్‌లు అన్నారు. మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో ఆదివారం మా తండ్రి అయినా చిర్ర యాదగిరి స్మారకార్థంగా స్మశానవాటికను సొంత ఖర్చులతో నిర్మించి ప్రారంభించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం మాసొంత నిధులతో ఎన్నో రకాలైన కార్యక్రమాలను చేశామన్నారు. పేద ప్రజల బతుకులు మార్చేందుకు మా చిర్ర బ్రదర్స్ ముందుంటుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామాభివృద్ధి కోసం మరిన్ని కార్యక్రమాలు చేయాల్సి ఉన్నాయని, వాటిని చేస్తామని ఈసందర్భంగా తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ చింతకుంట్ల యాకయ్య, మురళి, బొల్లు అశోక్, తాళ్ల మహిపాల్‌రెడ్డి, సింగారపు రాకేష్, పెరుమాండ్ల సుమన్, బొల్లు రమణ, ఎస్‌కే.అజీమ్, చారి ఉమేష్, తాళ్లపెద్ద ప్రభాకర్, పీఏసీఎస్ డైరెక్టర్ జెల్లా సోమయ్య,పెరుమాళ్ళ శ్రీనివాస్, పెరుమాండ్ల శ్రీధర్, పెరుమాండ్ల లింగమూర్తి, నల్ల మాస సుధాకర్, తాళ్ల రాంరెడ్డి, ఏర్పుల ప్రభాకర్, తాళ్ల సమ్మిరెడ్డి, చింతకుంట్ల ఉప్పలయ్య, ఏర్పుల రాములు, పిడుగు వీరభద్రం, జిల్లా యాకయ్య, తదితరులు పాల్గొన్నారు

నిర్వహణ సమావేశాన్ని త్వరలో ఏర్పాటు చేస్తాం

నవతెలంగాణ-గార్ల:



మండల కేంద్రంలోని నెహ్రూ సెంటర్‌లో ఉన్న నెహ్రూ విగ్రహ పునఃప్రతిష్ఠ నిర్మాణ ప్రారంభోత్సవ నిర్వహణ కమిటీ సమావేశాన్ని త్వరలోనే ఏర్పాటు చేసి ప్రారంభం చేస్తామని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నెహ్రూ విగ్రహం పునఃప్రతిష్ఠ కమిటీపై సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై అపోహలు వద్దని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సూచించారు. గత కొన్ని నెలల క్రితం ప్రమాదవశాత్తు ధ్వంసం అయిన మాజీ ప్రధాని నెహ్రూ విగ్రహాన్ని కొంత మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు పునఃప్రతిష్ఠించడం అభినంద నీయమన్నారు. కాని ఏకపక్షంగా ప్రకటించుకున్న కమిటీతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆందోళనకు గురి కావద్దని చెప్పారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చొరవతో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులతో ఐక్యంగా సమావేశం త్వరలోనే ఏర్పాటు చేసుకుని విగ్రహ ప్రారంభోత్సవం తేదీని ప్రకటిస్తామని తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, స్థానిక ఎంపీ పోరిక బలరాం నాయక్‌లతో పాటు, రాష్ట్ర నాయకులతో నెహ్రూ విగ్రహ ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు.

కార్మిక వర్గం సమస్యల పట్ల ప్రభుత్వ వైఖరి సరికాదు

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్రంలో వివిధ వర్గాల కార్మికుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి సరికాదని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ)రాష్ట్ర సహాయ కార్యదర్శి జి.రామయ్య అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సీపీఐఎంఎల్ మాస్ లైన్ కార్యాలయంలో ఆదివారం సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రామయ్య మాట్లాడుతూ న్యాయమైన కార్మిక వర్గ సమస్యలను పరిష్కరించటానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధంగా లేదనిన్నారు. గత ఎన్నికలలో కార్మికులకు,ప్రజలకు ఇచ్చిన హామీలులో ఘోరమైన వైఫల్యం ఉందని ఆరోపించారు. దానిని కప్పిపుచ్చుకోవటానికి, కాలయాపన కోసమే అనవసర విషయాలను తెరమీదకి తీసుకొస్తున్నారని ఆరోపించారు. గ్రామ పంచాయతీ కార్మికులు, సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల నిరసనలు, సివిల్ సప్లై హమాలీల వేతన జీవోల కోసం, ఉద్యోగుల డీఏల కోసం ఆందోళనలు చేయక తప్పట్లేదన్నారు. ఎన్నికల ముందు అన్ని వర్గాల ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని ఇచ్చిన హామీలను అమలులో విఫలం చూస్తే గత పాలకుల బాటలోని కాంగ్రెస్ నడుస్తుందన్నారు. కార్మిక వర్గం ఐక్యమై సమరశీల పోరాటాలను తీవ్రతరం చేయాలన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల శ్రమ దోపిడిని పెంచడానికి వారిని కట్టు బానిసలుగా తయారు చేయడానికి నూతన లేబర్ కోడ్లను అమల్లోకి తెచ్చారన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లా కంటి సూర్యం, జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల యాకయ్య జిల్లా కోశాధికారి కమ్మగాని సంపత్ పాల్గొన్నారు.


ఘనంగా డాక్టర్ శరత్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కురవి :

కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం మండల యూత్ అధ్యక్షులు డాక్టర్ దడిగల శరత్ జన్మదిన వేడుకలను ఆదివారం కురవి మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కురవి మండల అధ్యక్షులు అంబటి వీరభద్ర గౌడ్, పురుషోత్తయ్య గూడెం మాజీ సర్పంచ్ నూకల అభినవ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గంధసిరి అశోక్, మరిపెడ మండల నాయకులు కాలం రవీందర్ రెడ్డిలు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో కురవి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నారాయణ రాజేందర్, ఆలయ ధర్మకర్త బాలాగని శ్రీనివాస్, మెంచు అశోక్, గంధసిరి అంబరీష, కామిండ్ల వీరన్న, ఎర్ర నాగేశ్వర్‌రావు, ఆలయ ధర్మకర్త చిన్నం గణేష్, మాజీ సర్పంచ్ తుకారాం నాయక్, లక్ష్మణ్ నాయక్, యువ నాయకులు కొత్త ఏకరాజు, సంగెం నాగరాజు, చిన్నం శ్రీనివాస్, దైద వీరయ్య, మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

తహసిల్దార్ వీరభద్రప్రసాద్‌కు వీడ్కోలు సన్మానం



నవతెలంగాణ-కురవి

మండల కేంద్రానికి చెందిన దబ్బేటి వీరభద్ర ప్రసాద్ జిల్లా వాజేడు మండల తహసీల్దార్‌గా పనిచేసి పదవీ విరమణ వీడ్కోలు సమావేశం ఆదివారం స్థానిక కురవి మండల కేంద్రంలోని హోంఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో బంధుమిత్రులు అభిమానుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ ఎలక్ట్రికల్ డీఈ పాల్గొని మాట్లాడుతూ ఆయన చేసి మండల కేంద్రంలో ఆయన చేసిన సేవలు కొనియాడారు. అనంతరం శాలువాలతో సన్మానించి పూల బొకేలు అందించి ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో బంధుమిత్రులు, అభిమానులు, కురవి మాజీ సర్పంచ్ పద్మ నర్సింహారావు, దబేటి నారాయణ, కలగూర నాగరాజు, బూర్గుల ఉపేందర్, కామిండ్ల ఆనందం, వీరన్న రిటైర్డ్ ఉపాధ్యాయులు బద్ధకూరు వెంకటయ్య, మిరియాల లక్ష్మయ్య, వీరభద్రం జర్నలిస్టు సంఘ నాయకులు బేతమల సహదేవ్, గండమాల రోశయ్య, కొప్పుల శ్రీనివాస్, పర్శబోయిన మహేష్ ఎస్‌డీ.కాజా, బేతమళ్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-బయ్యారం:



మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలుర వసతి గృహంలో 1999-2008 మధ్యలో చదువుకున్న విద్యార్థులు ఆదివారం అందరు కలుసుకొని వారి యొక్క మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనాడు హాస్టల్‌లో పని చేసిన వార్డెన్లను, వాచ్‌మెన్, వంటకుక్ లను సీతారాములు, కోటయ్య, సురేష్, లింగన్న, లక్ష్మి విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వార్డెన్‌లు మాట్లాడుతూ వారిని గుర్తించి విద్యార్థులు పెద్ద స్థాయిలో ఉన్న కూడా వారిని పిలిచి సన్మానించడం చాలా సంతోషం కలిగిందన్నారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రమేష్, రవీందర్ నాయక్, రవిరాజ్, సీతారామ్, రాంబాబు, రవినాయక్, హచ్చు, సుధాకర్ నాయక్, కోటేశ్వరరావు, మంగీలాల్, భాస్కర్, శ్రీను, వీరన్న, లాల్ సింగ్, మహేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులు సంఘటితంగా ఉద్యమాలు చేసి హక్కులను కాపాడుకోవాలి

ఎఐసీటీయూ జాతీయ అధ్యక్షులు నర్రా ప్రతాప్

నవతెలంగాణలి-కేసముద్రంరూరల్:

కార్మికులు సంఘటితంగా ఉద్యమాలు చేసి హక్కులను కాపాడుకోవాలని, అసంఘటిత కార్మికుల పరిస్థితి దుర్భరంగా మారిందని ఎఐసీటీయూ జాతీయ గౌరవ అధ్యక్షులు నర్ర ప్రతాప్ అన్నారు. కేసముద్రం మండల కేంద్రంలో ఆదివారం స్థానిక రైతు సంఘం భవనంలో అఖిల భారత కార్మిక సంఘాల కేంద్రం (ఎఐసీటీయూ) తెలంగాణ రాష్ట్ర నిర్మాణ జనరల్ బాడీ సమావేశంలో కేసముద్రం మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ నుండి అభ్యుదయ రైతు సంఘం ఫంక్షన్ హాల్ వరకు ఎఐసీటీయూ జాతీయ గౌరవాధ్యక్షులు కామ్రేడ్ నర్ర ప్రతాప్ ప్రదర్శనను జెండా ఊపి ప్రారంభించారు. కార్మికులు ర్యాలీగా అంబేద్కర్ సెంటర్ నుండి మార్కెట్ ద్వారా అభ్యుదయ రైతు సంఘం భవన్‌కు వచ్చి ఫంక్షన్ హాల్ లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశానికి ఎఐసీటీయూ రాష్ట్ర నాయకులు జి.శివాని, సుంచా జగదీష్, ఎంఎస్ రావు, కర్ర దానయ్య, సదానందంలు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ముందుగా ఇటీవల అనారోగ్య కారణాల చేత అమరులైనటువంటి మృతులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ తుడుం అనిల్ మాట్లాడుతూ శ్రామిక వర్గం కొట్లాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను మార్చి కార్పొరేటు అనుకూల శ్రామిక వర్గానికి వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చి ఎనిమిది గంటల పని దినాలు కనుమరుగు అయ్యేవిధంగా కంపెనీ యజమానులు చెప్పిందే వేదంగా కార్మికులను తమ ఇష్టానుసారంగా పనిలో పెట్టుకోవడం, తీసివేయడం చేస్తున్నారని దీనివలన ఉద్యోగ భద్రత, శాశ్వత ఉపాధి, సామాజిక భద్రత, సమ్మె పనిగంటలు, కనిస వేతనాలు కనుమరుగై కార్మికులు రోడ్డున పడుతున్నారని, తత్ఫలితంగా సంఘటిత రంగంలో ఉన్న కార్మికుల సంఖ్య 3.5 శాతం తగ్గుతున్నదని, కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ అసంఘటితరంగా కార్మికుల జీవన పరిస్థితి దుర్భరంగా మారుతున్నదన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలు వేలాదిగా మూతపడినాయని, 2024 సంవత్సరంలో 9 కొత్త విదేశీ కంపెనీలు వచ్చాయని దీనివలన దేశీయ కార్మికులకు ఉపాధి లేక గడ్డు పరిస్థితులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని కేంద్ర, ప్రభుత్వ విధానాలను విమర్శించారు. ఎంసీపీఐ(యూ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గాధాగోని



రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆర్టీసీపై నూతన ఆర్థిక విధానాల ప్రభావం, నూతన సవరణ చట్టాల ప్రభావం, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలు, సంస్కరణ నేపథ్యంలో సింగరేణి కార్మికుల సమస్యలు, సింగరేణి కారుణ్య నియామక ఉద్యోగాలు, అసంఘటిత కార్మికుల సమస్యలు వలన కార్మికుల సమస్యలు అనేక రంగాలలో పనిచేస్తున్నటువంటి కార్మికుల పరిస్థితులు రోజురోజుకు దిగజారడమే కాకుండా, కనీస ఉద్యోగం ఎప్పుడూ ఊడిపోతుందోననే భయం, సమాన పనికి సమాన వేతనం లభించకపోవడం, మహిళా కార్మికులకు కనీస భద్రత, కార్మిక చట్టాలు అమలు కావడం లేదని, వీటన్నింటి హక్కుల కోసం కార్మికులు సంఘటితంగా ప్రజా ఉద్యమాలు చేసి తమ హక్కులను కాపాడుకోవాలని సమస్త కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈసమావేశంలో కుంభం సుకన్య, మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కంచ వెంకన్న, ఎఐసీటీయూ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పెద్దారపు రమేష్, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోనె కుమారస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్‌రెడ్డి అమ్మారెడ్డి, రైతు సంఘం రాష్ట్ర నాయకులు ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు మైదం శెట్టి రమేష్, ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వసుకుల మట్టయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు సిరిబొమ్మల భాస్కర్, కూతురు ఇంద్రారెడ్డి, మంద భద్రయ్య, ఎండీ.మాషుకు, జిల్లా నాయకులు నూకల ఉపేందర్, వేల్పుల వెంకన్న, అనుమాల రమేష్, ధరావత్ రమేష్, తోపాటు వివిధ జిల్లాల నుంచి భారీ సంఖ్యలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

పది రోజుల సమ్మెతో పెరిగిన వేతనాలు



తెలంగాణ ప్రగతిశీల హమాలీ మిల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రవి

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూర్ ఏరియా కమిటీ పరిధిలో తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ మిల్క్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రా రైస్ మిల్ డ్రైవర్ తమ వేతనాల పెంపు కోసం జమానులతో జరిగిన ఒప్పందాలు ఆదివారం సఫలమైనాయని యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొత్తపెల్లి రవి తెలిపారు. ఒక డ్రైవర్‌కు నెలకు రూ.17,150 ఉండగా నేడు రూ.19500కు పెంచటానికి మిల్ యజమానులు అంగీకరించారు. గతం కంటే 2350 పెరిగిందని, ప్రతి సంవత్సరం జత బట్టలు, ప్రతి నెల 50 కేజీల బియ్యం, ఆదివారం, రాత్రిపూట విధులు నిర్వహిస్తే ఆదనపు చెల్లింపులు చేయడానికి యజమానులు అంగీకరించారన్నారు. ఈఒప్పందం రెండు సంవత్సరాలు అమలులో ఉంటుందని తొర్రూరు, పెద్ద వంగర, నెల్లికుదురు, నరసింహులపేట, దంతాలపల్లి మండలాలలో గల రా రైస్ మిల్ డ్రైవర్లకు ఈవేతనాల పెంపు వర్తిస్తుందని, గత పది రోజుల నుండి డ్రైవర్‌లు సమ్మెలో ఉన్నారని, జరిగిన వేతన ఒప్పందాన్ని అంగీకరిస్తూ సమ్మె విరమించి విధుల్లోకి చేరుతున్నట్లుగా కార్మికులు యూనియన్ నాయకులు ప్రకటించారన్నారు.చాంబర్ ఆఫ్ కామర్స్ లో జరిగిన చర్చల్లో టీయూసీఐ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి, నాయకులు ముంజంపల్లి వీరన్న, చింతా నవీన్‌లు పాల్గొనగా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్, మిల్ యజమానులు వనమాల నాగేశ్వరరావు, రేవూరి శ్రీనివాస్, వెంకన్న, రమేష్ వెంకన్న తదితరులు చర్చల్లో పాల్గొన్నారు.



విద్యుత్ ప్రమాదాలపై అవగాహన అవసరం

ఏఈ రమేష్

నవతెలంగాణ-పెద్దవంగర:

విద్యుత్ ప్రమాదాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని విద్యుత్ శాఖ ఏఈ రమేష్ అన్నారు. బొమ్మకల్ గ్రామంలో విద్యుత్ శాఖ అధికారులు పొలం బాట కార్యక్రమం ఆదివారం చేపట్టారు. ఈసందర్భంగా విద్యుత్ ప్రమాదాల నివారణ పట్ల రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గృహ, వ్యవసాయ విద్యుత్ వైర్లకు అతుకులు లేకుండా చూసుకోవాలని సూచించారు. వ్యవసాయ మోటర్లకు స్టార్టర్ బాక్సులు విధిగా వాడాలని, ఎర్త్ చేసుకోవడం ద్వారా విద్యుత్ ప్రమాదాలను నివారించవచ్చునని తెలిపారు. ప్రమాదకరంగా ఉన్న లూజ్ లైన్, పోల్స్ వివరాలు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రతి ఇంటికి మీటర్ బిగించుకోవాలని, గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈకార్యక్రమంలో లైన్ ఇన్స్‌పెక్టర్, లైన్ మెన్, విద్యుత్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సేవలు అభినందనీయం

నవతెలంగాణ-తొర్రూరు

పెన్షనర్ల సేవలు అభినందనీయమని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పి.రాజయ్య వందేమాతరం ఫౌండేషన్ నిర్వాహకులు తక్కెలపల్లి రవీందర్‌రావులు అన్నారు. ఆదివారం తొర్రూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పెన్షనర్స్ డే నిర్వహించారు. పలువురు పెన్షనర్లను శాలువా, మెమెంటోతో సత్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షనర్లకు పెండింగ్‌లో ఉన్న డీఏలు, మెడికల్ బిల్లులను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని కోరారు. పెన్షనర్లకు బస్సు పాస్ రాయితీ సౌకర్యం, స్పెషల్ టీచర్లకు నోడల్ ఇంక్రిమెంట్లు, పెన్షన్ల కోసం ఏర్పాటుచేసిన వెల్‌నెట్ సెంటర్లను ప్రభుత్వం బలోపేతం చేసి మందులు ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరారు. పెన్షనర్లు తమ ఉద్యోగ జీవితంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులను ఎంతోమందిని, ఉన్నత స్థానాల్లో నిలబెట్టారని, పెన్షనర్లు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచిత సేవలు అందించాలని సూచించారు, వారి సేవలు అభినందనీయమన్నారు. అనంతరం ఆల్ పెన్షనర్స్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఆల్ పెన్షనర్స్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాయిత వీరయ్య, కార్యదర్శి కె.వెంకటాచారి, నాగేశ్వర్, నారాయణ, బికోజి, లలిత, మనోహర్, ప్రేమ్ సింగ్, ఉప్పలయ్య, మధురా దేవి, మనోహర్, విశ్రాంత ఉపాధ్యాయ, ఉద్యోగులు పాల్గొన్నారు.





మృతుల కుటుంబాలకు భరోసా..

రూ.30 వేల ఆర్థికసాయం, బియ్యం అందజేత

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో పలు బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ భరోసాగా నిలిచింది. ఇటీవల గ్రామానికి చెందిన అలువాల రాంబాబు గుండెపోటుతో మృతి చెందగా వారి కూతురు అలువాల కృప పేరిట రూ.25 వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్‌ను ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. అదే గ్రామానికి చెందిన బొడ్డు లింగయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా వారి కుటుంబానికి రూ.5000 ఆర్థిక సాయం, క్వింటా బియ్యం అందజేశారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుడిగ సతీష్ గౌడ్ మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని. రాంబాబు కూతురు కృప పైచదువులకు పార్టీ సహాయ సహకారాలు అందజేస్తుందని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న ప్రతి కుటుంబానికి పార్టీ అండదండగా ఉండి పూర్తి సహాయ సహకారాలు అందజేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు. మాజీ సర్పంచ్ పూర్ణం యాకయ్య, మెరుగు మధు, జున్నూరు వెంకన్న, బత్తుల రామన్న, భూపతి శ్రీనివాస్, ధారావత్ కీర్య, యాక చారి, దొనికల కుమారస్వామి, బాధావత్ వీరన్న, బాధావత్ శ్రీను, మహమ్మద్ అలీ, గడ్డం హరికృష్ణ బొల్లి సారయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు

మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రంలోని సమ్మెట లోకేష్ గౌడ్ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబానికి ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్థిక సాయంతో పాటు క్వింటా బియ్యాన్ని అందజేశారు. లోకేష్‌గౌడ్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో గూడూరు మాజీ ఎంపీపీ సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తిస్వామి, రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండీ.యాకూబ్ పాషా, మండల సీనియర్ నాయకులు కన్నబోయిన వెంకన్న, కోరేకుమారస్వామి, బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పెసరశివ, మాజీ వార్డు సభ్యుడు హెచ్.శివ, గోపగాని యాదగిరి, మాజీ సిటీ యూత్ ప్రెసిడెంట్ మండల మల్లేష్, మండల నాయకులు గొడుగు వెంకన్న, నూకల శ్రీను, దూడఐలయ్య, బత్తులనర్సయ్య, కొండరమేష్, బుర్ర శ్రీనివాస్ గౌడ్,పెసర నాగస్వామి, మునేష్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.





కేసముద్రంలో " మస్త్ మజా"

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:

కేసముద్రం మండల కేంద్రంలో ఆదివారం దూరదర్శన్ (డీడీ యాదగిరి) ఆధ్వర్యంలో 'మస్త్ మజా! కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక హరిహర గార్డెన్‌లో జరిగిన ఉదయం నుంచి రాత్రి వరకు ఆటలు, పాటలు, నృత్యాలు, వివిధ కళారూపాలు - ఆకట్టు కుంది. " శ్రీలక్ష్మి గణపతి కిట్టి క్వీన్స్ ఆధ్వర్యంలో బలే బలే బంతి, చల్లచల్లని ఐస్క్రీమ్ ఎత్తర జెండా, చాటలో బంతి. ఫైండింగ్ నెంబర్స్, పాటలు, కోలాటాలు డ్యాన్సులు తదితర కార్యక్రమాలలో 50 మంది మహిళలు పాల్గొని ఉత్సాహంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో కిట్టి క్వీన్స్ ప్రతినిధులు శ్రీరాం సుమలత, రాయబారపు కోమలత, దూరదర్శన్ కార్యక్రమ నిర్వాహకులు ముందురీర్ గీత, గుండు-శ్రీనివాస్, యాంకర్ శైలేష్, కె.కృష్ణమూర్తి, మురళి, వంశీ, ఉదయకుమారి, శ్రీనివాస్, అహ్మద్, రాజేంద్రప్రసాద్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఎన్‌జీఎఫ్ ఫౌండేషన్ చేయూత



నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో మృతి చెందిన పిట్టల పార్వతమ్మ కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని అందజేసినట్లు ఎన్‌జీఎఫ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిర్ర యాకాంతం గౌడ్, ప్రధాన కార్యదర్శి తాళ్ల మహిపాల్ రెడ్డిలు తెలిపారు. ఆదివారం మృతి చెందిన కుటుంబాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని నింపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మృతి చెందిన పిట్టల పార్వతమ్మ గ్రామంలో గ్రామాభివృద్ధి కోసం ఆమె వంతు సహకారం అందించిందని తెలిపారు. అలాంటి వ్యక్తి మృతి చెందడం బాధాకరమన్నారు. ఈకార్యక్రమంలో కోశాధికారి సింగారపు యాకేష్, బొల్లు రమణ సభ్యులు అశోక్, ప్రభాకర్ రెడ్డి, అజీమ్, ఉమేష్, సుమన్, నవీన్, వెంకట్, శ్రీనివాస చారి, యాకన్న కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు బెనిఫిట్స్ తక్షణమే ఇవ్వాలి



నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

భవన నిర్మాణ కార్మిక సంఘం కల్వల గ్రామపంచాయతీ ఎండీ.రైముద్దీన్ ప్రాంగణంలో సభ అధ్యక్షులు చెక్కల కటయ్య అధ్యక్షతన ఆదివారం సభ జరిగింది. ఈసభలో చనిపోయిన భవన నిర్మాణ కార్మికుల కోసం రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ గత సభ నుంచి ఈమహా సభ వరకు సమీక్షించారు. ఈసభకు ముఖ్యఅతిథిగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తాడబోయిన శ్రీశైలం హాజరై మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు రావాల్సినటువంటి బెనిఫిట్స్ తక్షణమే అందజేయాలని, భవన నిర్మాణ కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయని, తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి భవన నిర్మాణ కార్మికులకు ప్రత్యేక కోటా కింద అర్హులైనటువంటి కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు మాచర్ల వీరస్వామి, మండల ఉపాధ్యక్షులు ముప్ప రవి, మండల కోశాధికారి అండ్ గ్రామ ప్రధాన కార్యదర్శి ఎదునూరి శ్రీనివాస్, వీరయ్య గడ్డం మల్లయ్య. సింగారపు వెంకన్న, కన్నబోయిన వెంకటస్వామి, నూనె సుధాకర్, గొడుగు రాజు, చిలుకు శైలేష్, నాంపెల్లి దామోదర్, తదితరులు పాల్గొన్నారు .

ప్రమాదవశాత్తు రైలు నుండి జారీ పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-గార్ల:

ప్రమాదవశాత్తు రైలు నుండి జారిపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన విషాద సంఘటన స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలోని రాంపురం గ్రామం వద్ద ఆదివారం చోటు చేసుకుంది. డోర్నకల్ జీఆర్‌పీ రైల్వే ఎస్సై జె.సురేష్ తెలిపిన వివరాల ప్రకారం గుండ్రాతి మడుగు-డోర్నకల్ రైల్వే స్టేషన్ల మధ్య కేఎం నెంబర్ 454-18-20 వద్ద గుర్తు తెలియని రైలు నుండి సుమారుగా 50-55 సంవత్సరాల మధ్య వయసు కలిగిన వ్యక్తి జారీ పడి మృతి చెందినట్లు తెలిపారు. గుండ్రాతి మడుగు రైల్వే స్టేషన్ మాస్టర్ రైల్వే పోలీసులకు సమాచారం ఇవ్వగా ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదని, మీతదేహాన్ని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించి భద్రపరిచినట్లు తెలిపారు. మృతుడి వివరాలు ఎవరికైనా తెలిసిన వారు 8712658600 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

పేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ- తొర్రూర్రూరల్

మండలంలోని వెలికట్ట గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బంధు శాంతమ్మ, బందు ముత్తమ్మ కుటుంబాలకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డిల ఆదేశాల మేరకు ఆదివారం ఉమ్మడి వెలికట్ట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా మండల నాయకురాలు మాలోతు సునీత రాజేందర్‌లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్‌తో కలిసి వారి కుటుంబాలను పరామర్శించి రూ.5 వేల చొప్పున రెండు కుటుంబాలకు రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వెలికట్ట గ్రామ అధ్యక్షులు ప్రతి కంతం దేవేందర్ రాజు, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు కనుకుంట్ల కుమార్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బందు సంజీవ, కాంగ్రెస్ నాయకులు వడ్లకొండ వెంకటసాయిలు, డాక్టర్ వెంకన్న, బంధు వెంకన్న మాలోతు యాకునాయక్ తదితరులు పాల్గొన్నారు.

